కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 31 విశాఖపట్నం, 05 నవంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నేపాల్‌లో భారీ భూకంపం
# 160 మంది మృతి



ఖాట్మండు : నేపాల్ దేశంలో శుక్రవారం అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. నేపాల్ దేశంలోని జాజర్ కోట్ జిల్లాలో భూ ప్రకంపనలు సంభవించాయి. ఈ భూకంపం కారణంగా సంభవించిన భారీ భూకంపం వల్ల 160 మంది మరణించారు రెండు జిల్లాల్లో ఇప్పటి వరకు 400 మంది గాయపడ్డారు. ఇంకా వందల సంఖ్యలో జనం గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. జాజర్ కోట్ జిల్లాలో పలు ఇళ్లు దెబ్బతిన్నాయి.

ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ సెంట్రల్ ఆఫీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, శైలేంద్ర థాపా ప్రకారం, జాజర్‌కోట్‌లో 92 మంది మరణించారు మరియు 70 మంది గాయపడ్డారు. అదేవిధంగా, రుకుమ్ వెస్ట్‌లో భూకంపం కారణంగా 36 మంది మరణించారు మరియు 85 మంది గాయపడ్డారు.

ఇదిలా ఉండగా, భూకంప ప్రాణాలతో బయటపడిన వారిని వెతికి రక్షించేందుకు జాజర్‌కోట్‌లోని ఆశ్రమ బెటాలియన్ నుంచి డీఎస్పీ బికాష్ థాపా నేతృత్వంలో 67 మంది ఏపీఎఫ్ సిబ్బందిని రప్పించారు. అదే విధంగా రుకుమ్ వెస్ట్‌లోని నెం.47 బెటాలియన్‌కు చెందిన ఆర్మ్‌డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జక్కు ప్రసాద్ శర్మ నేతృత్వంలో 24 మంది, సబ్ ఇన్‌స్పెక్టర్ బాల్ బహదూర్ థాపా నేతృత్వంలో 11 మందితో కూడిన బృందం మోహరించినట్లు థాపా తెలిపారు.

భూకంపం సంభవించిన కొన్ని గంటల తర్వాత నేపాల్ హోం మంత్రిత్వ శాఖ 24 మృతదేహాలను వెలికితీసింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.4గా నమోదైందని అధికారులు చెప్పారు. రాత్రి సమయం కావడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాలు అంధకారంగా మారిపోయాయి.

కాగా.. ఈ భూకంప తీవ్రతకు భారత్‌లోని పలు ప్రాంతాలు సైతం కంపించాయి. నేపాల్‌కు 800 కి.మీ దూరంలో ఉన్న ఢిల్లీతో పాటు యూపీ, బిహార్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. ఢిల్లీలోని ప్రజలు ఏం జరుగుతుందో తెలియక రోడ్లపైకి పరుగులు తీశారు.

అలాగే, నేపాలీ ఆర్మీ అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ భండారీ మాట్లాడుతూ, భూకంప ప్రభావిత ప్రాంతాలైన జాజర్‌కోట్ మరియు రుకుమ్ వెస్ట్‌లో నేపాలీ ఆర్మీ సిబ్బందిని రెస్క్యూ మరియు రిలీఫ్ పనుల కోసం మోహరించినట్లు పంచుకున్నారు.

(మిగతా 2లో)

## పేరెంట్స్‌ను నిర్లక్ష్యం చేసే బిడ్డలకు వార్నింగ్
### జైలు శిక్ష తప్పదు సుమా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో శాంతి భద్రతలను కాపాడడం నిరంతరం ఒక సవాల్ లాంటిది. అలాంటి నగరాలలో శాంతి భద్రతలను పర్యవేక్షించే అధికారులకు ఇటీవల కాలంలో ఒక వింత సమస్య ఎదురవుతోంది. అత్యంత అమానవీయమైన ఈ సమస్య ప్రస్తుతం పోలీస్ అధికారులను సైతం వేధిస్తోందట.

ఆ సమస్త ఏంటంటే తమ పిల్లలు తమను సరిగా చూడడం లేదని, మానసికంగా వేధిస్తున్నారని, తమ ఆస్తుల కోసం కొన్ని సందర్భాలలో శారీరకంగా వేధిస్తున్నారన్న ఫిర్యాదులు ఎక్కువైపోతున్నాయట. అంతే కాదు తమ దగ్గర ఉన్న ఆస్తులు రాయించుకునేంత వరకు బాగానే ఉండి, ఆ తర్వాత తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారని, తమను సరిగా పట్టించుకోవడం లేదనీ, అసలు మనుషుల్లానే చూడడం లేదంటూ వాపోతున్నారు. దీంతో చలించిపోతున్న పోలీస్ అధికారులు తల్లి తండ్రులపట్ల అగౌరవంగా వ్యవహరిస్తున్న కుమారుల కు బుద్ధి తెప్పించేలా అందుబాటులో ఉన్న చట్టాల దుమ్ము దులిపి ఆ సెక్షన్ల

(మిగతా 2లో)

## కేరళలో పెను ప్రమాదం
### కొచ్చిలో కుప్పకూలిన నేవీ హెలీకాప్టర్ ఒకరు మృతి



భారత నావికాదళానికి చెందిన శిక్షణ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నేవీ అధికారి ఒకరు దుర్మరణం పాలైనట్టుగా తెలిసింది.. కేరళలోని కొచ్చిలో ఈ హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఇండియన్ నేవికి చెందిన చేతక్ హెలికాప్టర్ కొచ్చిలోని నావికాదళ వైమానిక కేంద్రం ఐఎన్ఎస్ గరుడ రన్ వే పై కుప్పకూలింది. జరిగిన ఘటనలో పైలట్ సహా మరో ఇద్దరికి గాయపడ్డారని తెలిసింది. చాపర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో రన్‌వేపై ఉన్న

(మిగతా 2లో)

## మద్యం అమ్మకాల పేరుతో ప్రభుత్వం కొందరికి మేలు చేస్తోందా
### రూ. వేల కోట్ల అక్రమాలు జరుగుతున్నాయా?



ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం చుట్టూ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ మద్యం విధానం మీద తీవ్రమైన విమర్శలు వస్తుండగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ తీవ్రమైన ఆరోపణలు చేశారు.

ఈ వివాదం కొనసాగుతుండగానే గత ప్రభుత్వ పాలసీలు తప్పంటూ ప్రస్తుతం ప్రభుత్వం కేసు పెట్టింది. తెలుగుదేశం పార్టీ హయంలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని డిస్టిలరీలకు మేలు చేశారంటూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద కేసు నమోదైంది.

ఆయనతో పాటుగా నాటి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, కమిషనర్ నరేష్‌ని కూడా దోషులుగా పేర్కొంది సీఐడీ.

మద్యం సరఫరా

(మిగతా 2లో)

## నరసాపురంలో బ్యాంకు చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



**నరసాపురం:** నరసాపురంలో మూడు రోజుల క్రితం పట్టపగలు ఎస్‌బీఐ బజారు బ్రాంచిలో సిబ్బందిని కత్తితో బెదిరించి రూ 6.50 లక్షలు చోరీ చేశారు. ఈ చోరీ కేసును ఛేదించినట్లు ఎస్పీ రవి ప్రకాష్ మీడియాకు తెలిపారు. ఈ కేసులో నిందితుడు తానేటి సురేషబాబును అరెస్టు చేశామన్నారు. నిందితుడు స్వస్థలం నర్సాపురం మండలం రుస్తుం బాధ గ్రామం అని తెలిపారు. నిందితుడి నుంచి రూ 6.50 లక్షలు నగదు, కత్తిని స్వాధీనం చెసుకున్నట్లు ఎస్పీ రవి ప్రకాష్ తెలిపారు.

## చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ


(ఫైల్ ఫోటో)

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన పొత్తు ప్రకటన తర్వాత రెండు పార్టీలు ఉమ్మడి కార్యాచరణ దిశగా ముందుకెళుతున్నాయి. ఇప్పటికే రెండు పార్టీల నుంచి ఉమ్మడి కమిటీల నియామకం జరిగింది. వైఎస్సార్‌సీపీని గద్దె దించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని రెండు పార్టీలు ప్రకటించాయి. అయితే రాజమండ్రిలో మొదటిసారి సమావేశమైన ఉమ్మడి ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో ముందుగా రెండు పార్టీల భాగస్వామ్యంపై ఫోకస్ పెట్టాయి. క్షేత్ర స్థాయిలో రెండు పార్టీల కేడర్ మధ్య ఎలాంటి విభేదాలు రాకుండా ముందుకు సాగేలా చర్యలు చేపట్టాయి. దీంతోపాటు ఉమ్మడి జిల్లాల వారీగా సమన్వయ సమావేశాలు కూడా పూర్తయ్యాయి. అన్ని జిల్లాల్లో తెలుగుదేశం-జనసేన కలిసి సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసుకున్నాయి. చిన్నచిన్న విభేదాలు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. ఇలా రెండు పార్టీల మధ్య పూర్తి స్థాయిలో అవగాహన వచ్చిన తర్వాత ప్రభుత్వంపై ఆందోళనలకు కార్యాచరణ రూపొందించాలని

(మిగతా 2లో)

## సర్కారు వారి పాట.. కిలో ఉల్లి రూ.25కే..



దేశంలో ఉల్లి ధరల మోత మోగుతోంది. మొన్నటివరకు కిలో ఉల్లి రూ.30-రూ.40 వరకు ఉండగా.. ప్రస్తుతం రూ. 80 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యుల జేబులకు ఉల్లి చిల్లు వేస్తోంది. ఈ క్రమంలోనే ఉల్లి ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా బఫర్ స్టాక్ నుంచి రిటైల్ మార్కెట్లలోకి లక్ష టన్నుల ఉల్లిని విడుదల చేయనున్నట్లు కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉల్లి ధరలను తగ్గించడం కోసం ఎగుమతులపై ఆంక్షలు విధించింది.

దేశవ్యాప్తంగా కిలో ఉల్లిని సబ్సిడీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.25 కే విక్రయిస్తోంది. దీనికి తోడు ఈ నెలలోనే మార్కెట్లలోకి బఫర్ స్టాక్ నుంచి లక్ష టన్నుల ఉల్లిని రిలీజ్ చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఇక దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ అయిన ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండిలో హోల్‌సేల్ కిలో ఉల్లి ధర రూ. 30 కి పడిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో ఉల్లి ధరలు మరింత తగ్గనున్నాయని.. దీంతో సామాన్యుడికి భారీ ఊరట లభిస్తుందని పేర్కొంటున్నాయి.

కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా ఉల్లిని విక్రయించడం వల్ల దేశంలోని ప్రముఖ నగరాల్లో ఉల్లి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయని అధికార వర్గాలు చెప్పాయి. ఇండోర్, భోపాల్, రాయ్‌పూర్, జైపూర్ వంటి నగరాల్లో ఉల్లి ధరలు తగ్గినట్లు స్పష్టం చేశాయి. ఇక పండ్లు, కూరగాయలకు ఆసియాలోనే అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్ అయిన ఢిల్లీలోని ఆజాద్ పూర్ మండిలో కిలో హోల్‌సేల్ ఉల్లి పాయల ధర ఇటీవల రూ. 60-రూ.65 లు ఉండగా ప్రస్తుతం అది రూ. 30 నుంచి రూ.40 కి పడిపోయిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లో ఉల్లి ధరలు భారీగా తగ్గినా.. దాని ప్రభావం రిటైల్ మార్కెట్‌లలో ఇంకా కనిపించడం లేదని మార్కెట్ వర్గాలతోపాటు వినియోగదారులు పేర్కొంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న చర్యలతో రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

దేశంలో ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు ఉల్లి ఎగుమతులపై ఆంక్షలను విధించింది. దీనికి తోడు ఇప్పుడిప్పుడే ఖరీఫ్‌లో పండించిన ఉల్లి పంట మార్కెట్లోకి రావడం.. మార్కెట్లోకి లక్ష టన్నుల

(మిగతా 2లో)

## 23వ వార్డ్‌లో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మౌలిక వసతులు కల్పనే ప్రధాన ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 3వ జోన్ పరిధిలో 23 వార్డులో సుమారు రూ.33.45 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఆయా వార్డ్ కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా 3వ జోన్ పరిధిలో జీవీఎంసీ నిధులతో 23వ వార్డు పరిధిలో మద్దిలపాలెం వద్ద సుమారు రూ .19.90 లక్షల వ్యయంతో సీసీ కాలువలు, రోడ్లు నిర్మాణానికి, చైతన్య నగర్ వద్ద సుమారు రూ. 6.63 లక్షల వ్యయంతో ఎస్ డబ్ల్యూ డ్రైన్ నిర్మాణానికి అలాగే భావన స్కూల్ వద్ద సుమారు రూ .6.92 లక్షల వ్యయంతో గెడ్డకు రక్షణ కూడా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

జీవీఎంసీ పరిధిలో ప్రతి వార్డును అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపటామని, ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడంలో వైయస్సార్ ప్రభుత్వం ముందే ఉంటుందని మేయర్ తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమము అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సుమారు రూ33.45 లక్షల వ్యయంతో 23వ వార్డులో రూపాయలతో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో

(మిగతా 2లో)

# ఆరోగ్యశ్రీ కేసులు పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా సచివాలయాల వారీగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో నమోదైన ఆరోగ్యశ్రీ కేసులు పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి.. వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి శనివారం అమరావతి నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. ఆయా శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి.. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, వైద్య సిబ్బంది ఖాళీల భర్తీ వివరాలు, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ, బాల్య వివాహాలు నిలుపుదల, పౌష్టికాహారం పంపిణీ, పాఠశాల విద్యా శాఖల కార్య కలాపాలు, జగనన్నకు చెబుదాం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా వైద్య శిబిరాల్లో నమోదైన ప్రత్యేక కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు పంపించాలన్నారు. ఆరోగ్యశ్రీ కేసులకు సంబంధించి సచివాలయం వారిగా నెట్వర్క్ ఆసుపత్రులకు వెళ్లేందుకు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో జిల్లాలో ఇప్పటి వరకు 1536 ప్రత్యేక కేసులు నమోదు కాగా కేసులు అన్నింటిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫరల్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులు అన్నింటికీ పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా అవ్వ, తాతలకు కంటి శస్త్ర చికిత్సలు సక్రమంగా చేయించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. రక్తహీనతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు సక్రమంగా అందించాలన్నారు. బాల్య వివాహాల నిలుపుదలకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల అధికారులు.. క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి మనబడి నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో సీపీవో పి.త్రినాథ్, డీఎంహెచ్ఓ డా. జె.నరసింహనాయక్, డీఐవో డా.కె.రత్నకుమార్, ఇన్చార్జ్ డీసీహెచ్ఎస్ డా.స్వప్న, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జి.నాగమణి, గ్రామీణ నీటి సరఫరా, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవో పి.నారాయణ మూర్తి, కెవిన్వీఎస్ ప్రసాద్ రాజు తదితరులు హాజరయ్యారు.

# టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ..భవిష్యత్ గ్యారంటీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గములో గల యలమంచిలి మండలంలో లక్కవరంలో మాజీ ఎంపీపీ కొలుకులూరి విజయబాబు, రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బాబు షూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్తూ టిడిపి మ్యానిఫెస్టోని వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థికి ప్రజలు తమ విలువైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ద్వారపురెడ్డి నానాజీ, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ అందుకూరు ప్రసాద్ అచ్చిబాబు, బాబురావు, మాజీ జెడ్పిటిసి రాజనా నారాయణమ్మ మాజీ ఎంపిటిసి ఎం పి టి సి వూడి రామకృష్ణ,మాజీ సర్పంచ్ గెంజి శ్రీనివాసరావు ,టిడిపి నాయకులు చినబాబు, నారాయణరావు, మొగ్గ బాబురావు, కాంతారావు, దేవుడు, సత్యనారాయణ, నానాజీ , శ్రీను,గణేష్ సత్యనారాయణ, రమణ, శ్రీను, కనక, చంటి,టిడిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | ఆదివారం 05-11-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>ఆశ్వయుజ మాసం |
| తిథి | : బ. అష్టమి తె. 03.12 |
| నక్షత్రం | : పుష్యమి ఉ. 11.21 |
| వర్జ్యం | : రా. 01.26 ల 03.10 |

# ఇ.వి.ఎం.ల తనిఖీలను పరిశీలించిన ఎన్నికల కమిషన్ సి.ఇ.ఓ.



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** నెల్లిమర్ల లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రపరిచే కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇ.వి.ఎం.ల ఫస్ట్ లెవల్ చెక్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇవిఎంల తనిఖీలో పాటిస్తున్న నిబంధనలపై సిబ్బందితో ఆరా తీశారు. ఈ తనిఖీ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలపాలని ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. ఇ.వి.ఎం.ల తనిఖీ సంతృప్తికరంగా జరుగుతున్నట్టు ఆయా పార్టీల ప్రతినిధులు సి.ఇ.ఓ.కు వివరించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### నేపాల్లో భారీ భూకంపం

# 132 మంది మృతి

శుక్రవారం రాత్రి 11:47 గంటలకు 6.4 తీవ్రతతో భూకంపం సంభవించింది, జాజర్కోట్లోని బరేకోట్ రూరల్ మునిసిపాలిటీ-1 లోని రామిదండాలో భూకంపం సంభవించింది.

భూకంప ప్రభావిత జిల్లా జాజర్కోట్కు ప్రధాని పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' చేరుకున్నారు.

ప్రధానమంత్రి దహల్ వైద్య సిబ్బంది మరియు అవసరమైన సామాగ్రితో ఈ ఉదయం ఇక్కడకు వచ్చారు మరియు శు క్రవారం రాత్రి భూకంపం కారణంగా సంభవించిన నష్టాన్ని సమీక్షిస్తున్నారు.

జాజర్కోట్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, బాధితుల బంధువులతో మాట్లాడారు.

ప్రధాన మంత్రితో పాటు ఇంధనం, జలవనరులు మరియు నీటిపారుదల శాఖ మంత్రి శక్తి బహదూర్ బాస్నెట్ ఉన్నారు.

**నేపాల్లో భూకంపం "తీవ్ర విచారం" వ్యక్తం చేస్తున్నా ప్రధాని నరేంద్ర మోదీ**

నేపాల్లో సంభవించిన భూకంపం వల్ల సంభవించిన ప్రాణనష్టం మరియు నష్టం పట్ల తాను "తీవ్ర విచారం" వ్యక్తం చేస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం అన్నారు. ప్రధాని మోదీ నేపాల్కు మద్దతును అందించారు మరియు సాధ్యమైన అన్ని సహాయాన్ని అందించడానికి భారతదేశం సుముఖత వ్యక్తం చేశారు.

నేపాల్లో సంభవించిన భూకంపం వల్ల సంభవించిన ప్రాణనష్టం మరియు నష్టం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, నేపాల్ ప్రజలకు భారత్ సంఘీభావంగా నిలుస్తోంది మరియు సాధ్యమైన అన్ని సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. మా ఆలోచనలు మృతుల కుటుంబాలతో ఉన్నాయి. మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మేము కోరుకుంటున్నాము."

### పేరెంట్స్‌ను నిర్లక్ష్యం చేసే బిడ్డలకు వార్నింగ్

కింద కేసులు నమోదు చేయాలని కింది స్థాయి ఉద్యోగులను ఆదేసిస్తున్నారట.

**ఆర్డిఓ అధ్యక్షతన ట్రిబ్యునల్..**

తల్లితండ్రులు, వృద్ధులు, వయో వృద్ధులను వారి కుటుంబాలు, పిల్లలు చూసుకోకపోవడం, వారిని మానసికంగా నిర్లక్ష్యం చేయడం, శారీరక, ఆర్థిక మద్దతు ఇవ్వక పోవడం లాంటి ఘటనలు చోటు చేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయి. "తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 కింద తల్లితండ్రుల, వృద్ధుల సంరక్షణ, రక్షణపై ఆయా కుటుంబ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంది. తల్లిదండ్రులతో సహా ఎవరైనా సీనియర్ సిటిజన్ తన స్వంత సంపాదన నుంచి లేదా అతని స్వంత ఆస్తి నుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు పోలీసులకు కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్కు పంపిస్తారు. ఆరోపణలపై ప్రాథమిక ధృవీకరణ చేయడానికి, అవసరమైన చర్య తీసుకోవాలని అభ్యర్థనతో ఆర్డీఓ అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్ ఒక నివేదికను పంపడం, ట్రిబ్యునల్ను ఆశ్రయించేలా ఫిర్యాదుదారుని మార్గనిర్దేశం చేస్తారు.

**మూడు నెలలు జైలు శిక్ష..**

సీనియర్ సిటిజన్ సంరక్షణ లేదా రక్షణను కలిగి ఉన్న ఎవరైనా సీనియర్ సిటిజన్ ను పూర్తిగా విడిచిపెట్టాలనే ఉద్దేశ్యంతో ఏ ప్రదేశంలోనైనా వదిలిపెట్టినట్లయితే.. తల్లిందడ్రులు, సీనిరయర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం చట్టం 2007 ప్రకారం మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. 5 వేల జరిమానా విధిస్తారు. ఇలాంటి సందర్భాల్లో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, యు/ఎస్ 173 సిఆర్పిసిపై నివేదికను కోర్టుకు దాఖలు చేస్తారు.

**విశాఖలో ఎక్కువ ఫిర్యాదులు..**

ఈ తరహా ఫిర్యాదులు ఇటీవల కాలంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఎక్కువగా ఉన్నాయట. ఇటీవల నగరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ అయ్యన్నార్ కి స్పందన కార్యక్రమంలో ఎక్కువగా వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణను వారి పిల్లలు సరిగ్గా చూసుకోకపోవడం పై ఫిర్యాదులు ఎక్కువగా పునరావృతం అయ్యాయట. దీంతో సున్నితమైన ఈ ఫిర్యాదుల పట్ల పోలీస్ కమిషనర్ చాలా అవేదన చెందారట. కనిపించిన తల్లితండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన కుమారులు ఇంత అమానవీయంగా ఎలా ప్రవర్తిస్తున్నారో కానీ నేనున్నానం టూ తల్లితండ్రులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ తరహా కేసులను నగర పోలీసు కమీషనర్ డాక్టర్ ఏ. రవి శంకర్ స్వయంగా పర్యవేక్షించాలని నిర్ణయించారు.

వృద్ధాప్యం అనేది ఎవరి జీవితంలోనైనా అత్యంత సున్నితమైన దశ అని ఆ సమయంలో వారి చుట్టూ ఉన్న ప్రతిదీ చాలా సున్నితంగా మారుతుంది కాబట్టి వారు ఇష్టం లేకపోయినా జీవించడానికి ఇతర వ్యక్తులపై మరింత ఎక్కువగా ఆధారపడుతుంటారు. అలాంటి.. వృద్ధ తల్లిదండ్రులు మీ నుంచి సంరక్షణను కోరుకునే సమయం వచ్చినప్పుడు, మంచి ఆరోగ్యాన్ని, ఉన్నత జీవన ప్రమాణాలను, వారికి అవసరమైన గౌరవం, ప్రేమను అందించడానికి కట్టుబడి ఉండాలంటూ విశాఖ నగర పోలీస్ కమిషనర్ అలాంటి సంతానాలకు అప్పీల్ చేస్తున్నారు. మీరు మీ తల్లిదండ్రులు పట్ల చూపే ప్రేమ, అనురాగాలే, భవిష్యత్తు మీ పిల్లల నుంచి మీకు వస్తాయన్న విషయాన్ని మరవద్దని పోలీస్ కమిషనర్ సూచించారు.

**గడచిన రెండేళ్లలో 7 కేసులు నమోదు..**

విశాఖ నగరంలో గడిచిన రెండేళ్లలో వృద్ధ తల్లిదండ్రులతో అనుచితంగా ప్రవర్తించిన వారిపై 7 కేసులు నమోదయ్యాయి. వారి పై తగు చట్ట పరమైన చర్యలు కూడా తీసుకున్నట్టు పోలీస్ కమిషనర్ కార్యాలయం తెలిపింది. వృద్ధ తల్లిదండ్రులను వారి కుటంబసభ్యులు నిర్లక్ష్యం చేసినా, ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టినా చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటారని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి ఇబ్బందులకు గురైతే సీపీ వాట్సప్ నంబర్ 9493336633కు, లేదా పోలీసు హెల్ప్ లైన్ 112 లేదా నేషనల్ సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నంబర్ 14567 కు తెలియజేయాలని సీపీ కోరుతున్నారు.

### కేరళలో పెను ప్రమాదం

నౌకాదళ అధికారి ఒకరు మృతి చెందినట్లుగా సమాచారం. హెలికాప్టర్లో ఉన్న గాయపడ్డ ఇద్దరు సైనికులను హుటా హుటినా ఆస్పత్రికి తరలించారు.చేతక్ హెలికాప్టర్ కుప్పకూలిన ఘటనలో నేవీ అధికారి యోగేంద్ర సింగ్ మృతి చెందినట్టుగా తెలిసింది. సౌత్ నేవల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్లోని ఐఎన్ఎస్ గరుడ రన్వేపై రన్వేపై ఉండగా హెలికాప్టర్ రోటర్ బ్లేడ్లు తగలడంతో నౌకాదళ అధికారి ఘోరమైన ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ పైలట్తో సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని, వారు ప్రస్తుతం నౌకాదళ ప్రధాన కార్యాలయంలో ఉన్న సంజీవని ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారని ప్రాథమిక నివేదికలు సూచించాయి.

జరిగిన ప్రమాదాన్ని ధృవీకరిస్తూ, ఇండియన్ నేవీ అధికార ప్రతినిధి ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. "భారత నావికాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, భారత నావికాదళ సిబ్బంది జరిగిన ఘటనపై సంతాపం తెలియజేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన యోగేంద్ర సింగ్కు నివాళులు అర్పించారు. కొచ్చిలో దురదృష్టకర ప్రమాదంపై పలువురు స్పందించారు. మృతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కొచ్చి హార్బర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

### మద్యం అమ్మకాల పేరుతో ప్రభుత్వం కొందరికి మేలు చేస్తోందా

చేసే డిస్టిలరీలకు లైసెన్సుల కేటాయింపులోనూ, వాటి నుంచి వివిధ బ్రాండ్ల మద్యం కొనుగోళ్లలోనూ అవకతవకలకు పాల్పడ్డారన్నది సీఐడీ అభియోగం.

అయితే, దాదాపుగా అవే డిస్టలరీల నుంచి గడిచిన నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం కూడా మద్యం కొనుగోలు చేస్తుండటం విశేషం. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త బ్రాండ్లకు గానీ, కంపెనీలకు కూడా అనుమతివ్వలేదని ఇప్పటి వరకూ ప్రభుత్వం వాదిస్తోంది.

మరోవైపు ప్రభుత్వానికి మద్యం ద్వారా లభించిన ఆదాయం రూ. లక్ష కోట్లు దాటినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. సగటున ఏడాదికి రూ. 25వేల కోట్ల వరకూ ఆదాయం లభిస్తున్నట్టు లెక్కలు చూపుతున్నాయి.

రోజుకి సగటున మద్యం ద్వారా ప్రభుత్వానికి లభిస్తున్న ఆదాయం 2019 నాటికి రూ. 50 కోట్ల వరకు ఉండగా ప్రస్తుతం అది రూ. 80కోట్లను దాటింది. నెలకు రెండున్నర వేల కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.

మద్యం కొనుగోళ్ల నుంచి వాటిని సరఫరా చేసిన డిస్టిలరీలు, బ్రాండ్లు, ఆన్లైన్ పేమెంట్స్ లేకపోవడం వంటి అంశాలను అన్ని విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

**మద్యం అమ్మకాలు తగ్గినా...**

రాష్ట్రంలో 2024 ఎన్నికల నాటికి మద్యపాన నిషేధం అమలు చేస్తామని వైఎస్సార్సీపీ ప్రకటించింది. మేనిఫెస్టోతో పాటుగా స్వయంగా వై.ఎస్. జగన్ కూడా పలు సభల్లో ప్రస్తావించారు.

కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యనిషేధం అమలుకి ప్రయత్నించిన దాఖలాలు లేవు. మద్యం దుకాణాలు మాత్రం ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చారు. దేశవ్యాప్తంగా పేరున్న కొన్ని రకాల లిక్కర్ బ్రాండ్లు అందుబాటులోకి లేకుండా చేశారు. కొత్త కొత్త, చిత్రమైన పేర్లతో రకరకాల బ్రాండ్లు మార్కెట్లోకి వచ్చాయి. ధరలు ఒకేసారి రెండు, మూడు రెట్లు కూడా పెంచారు.

వాటికి తోడుగా బెల్ట్ షాపులు మూసివేస్తున్నట్టు తొలినాళ్లలో డ్రైవ్ నిర్వహించారు. కానీ, ఆ తర్వాత క్రమంగా మళ్లీ అనేక చోట్ల బెల్ట్ షాపుల మాదిరిగా మద్యం అమ్మకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి.

మద్యం ధర పెంచడం, దుకాణాల సంఖ్య తగ్గించడం ద్వారా మద్యం అమ్మకాలు నియంత్రించామని ప్రభుత్వం చెబుతోంది. దానికి తగ్గట్టుగా గత నాలుగేళ్లలో జరిగిన విక్రయాలు చూపుతోంది.

అధికారిక లెక్కల ప్రకారం 2018-19లో బీరు అమ్మకాలు 2.77 కోట్ల కేసులు ఉంటే, 2022-23 నాటికి అది 1.16 కోట్ల కేసులకు పడిపోయింది. ఐఎంఎల్ అమ్మకాలు కూడా 3.84 కోట్ల కేసుల నుంచి 3.35 కోట్ల కేసులకు తగ్గింది.

బాటిళ్ల వారీ సంఖ్య తగ్గినప్పటికీ గత ప్రభుత్వ హయంలో అంటే 2014-19 మధ్య రూ. 75,284 కోట్ల ఆదాయం లభించగా, జగన్ పాలనలో మద్యం అమ్మకాల ద్వారా లభించే ఆదాయం ఇప్పటికే రూ. 1.10 లక్షల కోట్లకు చేరుతోంది.

2018-19 నాటికి ఏడాదికి రూ. 20,128 కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం 2022-23లో రూ. 28,113 కోట్లకు పెరిగింది. అంటే అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరిగిందన్నది స్పష్టమవుతోంది. దానికి ప్రధాన కారణం పెరిగిన మద్యం ధరలేనని అర్థమవుతోంది.

### చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

నిర్ణయించాయి.అయితే ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉండాలి..? ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే దానిపై చర్చించేందుకు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించాయి. దీనికంటే ముందుగానే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని కూడా రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి. కానీ కొన్ని కారణాల వల్ల రెండు కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. నవంబర్ ఒకటో తేదీన విడుదల చేయాలనుకున్న ఉమ్మడి మేనిఫెస్టో, నవంబర్ మూడో తేదీన నిర్వహించాలనుకున్న ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం కూడా వాయిదా పడ్డాయి. అయితే చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడం, వైద్య పరీక్షల కోసం హైదరాబాద్కు వెళ్లారు. మరోవైపు ఇటలీ నుంచి తిరిగొచ్చిన పవన్ కళ్యాణ్ హైదరాబాద్లో చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. దీంతో కేవలం పరామర్శ మాత్రమే కాకుండా రాజకీయపరమైన చర్చ కూడా జరిగినట్లు ఆయా పార్టీల వర్గాలు చెబుతున్నాయి.

పవన్ వెంట నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. ఇద్దరూ చంద్రబాబు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. 53 రోజుల పాటు జైలులో ఉన్న చంద్రబాబు.. ఆరోగ్య కారణాలతో బెయిల్ మీద బయటకు వచ్చారు. ఏఐజీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఇటు ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రిలోనూ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో పవన్ చంద్రబాబును కలిశారు.. అయితే ఇదే ఇప్పుడు ఇంటరెస్టింగ్గా మారింది. చంద్రబాబు రాజమండ్రి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నప్పుడు ములాఖత్లో ఆయనను కలిసిన తర్వాత టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నామని జైలు పరిసరాల్లోనే పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఆ నేపథ్యంలో తాజాగా చంద్రబాబుతో రెండు పార్టీల మధ్య పొత్తులు, సీట్ల పంపకాలు లాంటి విషయాలపై చర్చ ఏమైనా జరిగిందా అనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**ఉమ్మడి మేనిఫెస్టోపై విడుదలపై రానున్న స్పష్టత..**

రాజమండ్రిలో జరిగిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ సమావేశంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్, లోకేష్ లు మేనిఫెస్టో అంశంపైనా చర్చించారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ లో కీలక వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీనికి తోడు మరో నాలుగు ప్రతిపాదనలు జనసేన తరపున ఇచ్చారు. టీడీపీ సూపర్ సిక్స్లో మహిళల కోసం మహా శక్తి పథకం పొందుపరిచారు. రైతుల కోసం అన్నదాత, నిరుద్యోగుల కోసం యువ గళం, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఈ పథకాలకు అంగీకరించిన జనసేన కూడా తమ పార్టీ ప్రధానంగా గుర్తించిన సమస్యలు, హామీలను మేనిఫెస్టోలో చేర్చాలని నిర్ణయించింది. రైతులు, యువత, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం పైనా మేనిఫెస్టోలో చేర్చాలని నిర్ణయించింది. అయితే రెండు పార్టీలు కలిసి నవంబర్ ఒకటో తేదీన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలి అనుకున్నప్పటికీ వాయిదా పడింది. ఉమ్మడి మేనిఫెస్టో విడుదల తర్వాత ప్రజల్లోకి వెళ్తామని ఇద్దరు నేతలు ప్రకటించారు. పలు కారణాలతో వాయిదా పడిన ఉమ్మడి మేనిఫెస్టోపై చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ చర్చించినట్లు తెలిసింది. దీంతో త్వరలోనే ఉమ్మడి మేనిఫెస్టో విడుదలపై స్పష్టత వస్తుందని ఇరు పార్టీల నేతలు చెబుతున్నారు.

**టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణపై క్లారిటీ వచ్చేనా?**

తెలుగుదేశం-జనసేన క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన పోరాటాలపై ఇంకా క్లారిటీ రాలేదు. ఉమ్మడి మేనిఫెస్టో విడుదల తర్వాత ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించాలని భావించారు. అయితే అది కాస్తా వాయిదా పడింది. తాజాగా చంద్రబాబుతో భేటీతో ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు ఉమ్మడి కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. రెండు పార్టీల నుంచి ముఖ్య నేతలు పాల్గొనేలా ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ ఉండాలని భావిస్తున్నారు. ఒకవైపు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కొనసాగిస్తూ మరోవైపు టీడీపీ కూడా తమ కార్యాక్రమాలు కొనసాగిస్తుందని చెబుతున్నారు. రెండు పార్టీల ఆందోళనలు, సభలకు ఇరు పార్టీల కేడర్ హాజరయ్యేలా చూస్తున్నారు. ఇక ఉమ్మడిగా వారంలో రెండు మూడుసార్లు సమావేశాలు నిర్వహించేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

### సర్కారు వారి పాట.. కిలో ఉల్లి రూ.25కే..

ఉల్లి నిల్వలను కేంద్రం విడుదల చేస్తామని ప్రకటించడంతో హోల్సేల్ ఉల్లి ధరలు భారీగా పడిపోయాయని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### 23వ వార్డ్లో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరావు, జీవీఎంసీ ఇతర అధికారులు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు చారిత్రాత్మకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ హర్షం వ్యక్తం చేసింది. సొసైటీ కార్యవర్గం ఇచ్చిన వినతి మేరకు క్యాబినెట్ సమావేశంలో టేబుల్ అజెండాగా ఈ అంశాన్ని చేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు.జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సమావేశం సొసైటీ అధ్యక్షుడు బి . రవికాంత్ అధ్యక్షతన శనివారం ఉదయం నగరంలో జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా సహకారం అందించిన వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ ,జిల్లా కలెక్టర్ మల్లికార్జునలకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. సుదీర్ఘకాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు సొసైటీ చొరవతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం ఆనందోత్సహాలు నింపిందని సమావేశం అభిప్రాయపడింది.

# విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ద్వారా మెటీరియల్ అందజేసిన విద్యాశాఖాధికారిణి ఎం.శివరాణి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఒకటవ వార్డు జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట కు నాంది ఫౌండేషన్ ద్వారా 60 మంది పాఠశాల బాలికలకు ఒక్కొక్కరికి బ్యాగు, కంపాస్ బాక్స్ లు, రైన్ కోటులు, కలర్ పెన్సిల్ లు, పెన్నులు , పెన్సిల్లు, నోటు పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు భీమిలి పట్నం మండల విద్యాశాఖాధికారిణి ఎం. శివరాణి ద్వారా పాఠశాల విద్యార్థినులకు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా శివరాణి మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకోవాలనే ఆకాంక్షతో అందరిలాగే వారు కూడా మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతో నాంది ఫౌండేషన్ వారు అందించిన ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆంగ్లంలో సంభాషించాలని అవసరమైతే నాంది టీచర్లు వారికి సహకారం అందించాలని సూచించారు. చక్కగా ట్యూషన్ చెబుతున్న నాంది టీచర్లను అభినందించారు. ప్రతి ఒక్కరూ ట్యూషన్ కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల విద్య భావితరాలకు చక్కని పునాది వేస్తుందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ మండల విద్యాశాఖాధికారిణి చెప్పినట్లు గా ప్రతి ఒక్కరు ట్యూషన్ కు వచ్చేలా నాంది టీచర్లతో చక్కని ప్రణాళికలు రూపొందించుకుంటామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మరియు ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో ఓ వ్యక్తికి వింత పరిస్థితి ఎదురైంది



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ వ్యవసాయ శాఖ 2016లో తమ విభాగంలో అసిస్టెంట్ పోస్టుల కోసం రిక్రూట్‌మెంట్ నిర్వహించింది. ఇందుకోసం ఆ ఏడాది మార్చిలో న్యూస్‌పేపర్‌లో ప్రకటన వేసింది. ఇది చూసి వర్ధమాన్ జిల్లాకు చెందిన ఆశిష్ బెనర్జీ అనే అభ్యర్థి ఈ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే, ఆ తర్వాత నియామక పరీక్షకు సంబంధించి అతడికి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. అడ్మిట్ కార్డు కూడా రాకపోవడంతో అతడు నిరాశకు గురయ్యాడు. కొంతకాలానికి ఆ విషయం మర్చిపోయాడు

అయితే, ఇటీవల నవంబరు 1న ఆశిష్‌కు వ్యవసాయ శాఖ నుంచి ఓ పోస్ట్ వచ్చింది. తొలుత ఆశ్చర్యపోయిన ఆశిష్.. అందులోని లెటర్ చూసి కంగుతిన్నాడు. అవును మరి.. అందులో ఉన్నది 2016 నాటి రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డు. వాస్తవానికి ఆ పరీక్ష 2016 డిసెంబరు 18నే జరిగింది. అంటే.. పరీక్ష జరిగిన ఏడేళ్లకు అడ్మిట్ కార్డు రావడంతో ఆశిష్ విస్తుపోయాడు. దీనిపై తాజాగా అతడు స్థానిక మీడియాతో మాట్లాడాడు. అడ్మిట్ కార్డు ఆలస్యమవడానికి కారణమేంటో దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశాడు. దీనిపై తాను న్యాయపోరాటం చేస్తానని తెలిపాడు.

అయితే, బెంగాల్‌లో ఇటీవల పలు ఉద్యోగ నియామక కుంభకోణాలు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటన చోటుచేసుకోవడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఇది కూడా స్కామ్‌లో భాగమే అయి ఉంటుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై సమాధానం చెప్పాలని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశాయి. దీంతో ఇది కాస్తా చర్చనీయాంశంగా మారింది.

# కార్మికులు ఐక్యత ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం కెజిహెచ్ లో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం కేజీహెచ్ అవరణములో ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవం అత్యంత ఘనంగా కార్మికుల సమక్షంలో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు ప్రసంగిస్తూ కేజీహెచ్ లో అత్యంత ముఖ్యమైన కార్మికులు పారిశుద్ధ్య కార్మికులన్నారు, హాస్పిటల్ అత్యంత పరిశుభ్రంగా ఉంచడం పారిశుధ్య కార్మికుల శ్రమ చాలా ఉంది అన్నారు, మీరు శుభ్రం చేయకపోతే డాక్టర్లు గాని, ఇతర సిబ్బంది గాని, హాస్పిటల్ కి వస్తున్న పేషెంట్స్ గాని అందరూ నిరుపయోగమే అని తెలియజేశారు. మీ సమస్యల పరిష్కారానికి కేజిహెచ్ యాజమాన్యం ఎప్పుడు సిద్ధంగా ఉంటాదని తెలియజేశారు,

ఈ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జే అచ్యుతరావు ఎర్రజెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కార్మిక వర్గం ఐక్యత ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవాలని ఉద్బోధించారు 104 సంవత్సరాలు చరిత్ర గల సంఘం దేశంలో మరొకటి లేదని అది ఒక్క ఏఐటియుసికే సాధ్యమైందని తెలియజేశారు దేశానికి మొదట ప్రధానమంత్రిగా ఉన్న పండిట్ జోహర్ లాల్ నెహ్రూ ఏఐటీసీకి అఖిలభారత స్థాయిలో అధ్యక్షులుగా పనిచేశారని తెలియజేశారు. నేడు కార్మికులు ఉన్న చట్టాలన్నీ ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే సిద్ధించాయని అన్నారు . పార్లమెంట్లో ఇంద్రజిత్తు గుప్తా గురుదాస్స గుప్తా వంటి ఎఐటియుసి నాయకులు కార్మిక సమస్యలపై గళం విప్పి ప్రసంగించే వారిని అన్నారు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జెడి. నాయుడు ప్రసంగిస్తూ కార్మికులకు 32,000 కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కరించుకున్నామని, అనేక ఇబ్బందిలతో కే జి హెచ్ కి వస్తున్న రోగులకు చిరునవ్వుతో సేవలు అందించడంలో పారిశుద్ధ్య విభాగ కార్మికులు చాలా కష్టపడుతున్నారని వీరి సమస్యలు పరిష్కరించడంలో కే జి హెచ్ యాజమాన్యం ముందుండాలని తెలియజేశారు, కేజీహెచ్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ అరుణా దేవి గారు హాజరై కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్మికులకి శుభాకాంక్షలు తెలియజేశారు, విభాగ కార్మికులు కేజీహెచ్ లో చాలా బాగా పనిచేస్తున్నారని అన్నారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం మన్మథరావు ప్రసంగిస్తూ 104 సంవత్సరాల క్రితం అఖిల భారత స్థాయిలో ఏఐటీయూసీ కార్మిక సంఘం 1920లో ఏర్పడిందని కార్మికుల సమస్యలు పరిష్కరించడమే జయంగా ఈ సంఘం పనిచేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కేజీహెచ్ కాంట్రాక్ట్ యూనియన్ ప్రెసిడెంట్ జె.రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ అప్పలరాజు, డి మంగ, వినోద్, గణేషు, కుమారి, తవిత్ రాజు , వెంకటమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో 200 మంది కార్మికులు హాజరయ్యారు.

# ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రి శాఖ అధ్వర్యంలో విశాఖపట్నం లోని గంభీరం, ఆనందపురం ప్రాంతాలలో గత నెల 30 నుండి ఈ నెల 5 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. "సే నో టు కరప్షన్" అనే అంశంపై సంబంధించిన సాధారణ సమస్యలపై అవగాహన కల్పించడం, అవినీతి అనైతిక పద్ధతులను నిర్మూలించే దిశగా విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ ముఖ్య ఉద్దేశం

విజిలెన్స్ అవేర్నెస్ వీక్ పాటించడం అనేది సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ సి వి సి ద్వారా అవినీతిని నిరోధించడంలో వాటిపై పోరాడేందుకు సమిష్టిగా భాగస్వాములందరినీ ఒకచోట చేర్చేందుకు ఉపయోగించే సాధనాల్లో ఒకటి విజిలెన్స్ ప్రచారంలో భాగంగా ఈ నెల 4న వెల్లంకి గ్రామంలో అవగాహన గ్రామ సభ నిర్వహించారు. సుధాంశు శేఖర్ దాస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జ్ నేతృత్వంలోని ఎగుమతి తనిఖీ ఏజెన్సీ అధికారులు సిబ్బంది అవినీతి దుష్ప్రభావాలపై పౌరులకు అవగాహన కల్పించడానికి గ్రామ పంచాయతీలో అవగాహన వ్యాప్తి కోసం ప్రజలను సమీకరించారు. పి ఐ డి పిఐ తీర్మానం 2004 ప్రకారం నిబంధనలకు సంబంధించిన అవగాహన సదస్సును చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జెడ్ బ్లాక్ అగర్బత్తి మరియు ఎంఎస్ ధోనీ ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్ 2023 సందర్భంగా వైరల్ ప్రార్థనలు మరియు సామూహిక స్ఫూర్తిని జరుపుకోవడానికి చేతులు కలిపారు

**ఇండోర్/ఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** మరోసారి ఉత్తేజకరమైన సహకారంతో, ప్రఖ్యాత ప్రీమియం అగరబత్తి ఉత్పత్తుల తయారీదారు జెడ్ బ్లాక్ అగర్బత్తి మరియు మాజీ క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ కలిసి సామూహిక ప్రార్థనల స్ఫూర్తిని మరియు వైరల్ ప్రార్థనల శక్తిని జరుపుకోవడానికి కలిసి వచ్చారు. కొనసాగుతున్నది ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్ 2023. ఎంఎస్ ధోని మరియు జెడ్ బ్లాక్ ఇన్సెన్స్ స్టిక్స్ మధ్య భాగస్వామ్యం నిజంగా ఐకానిక్, ఇది ఐక్యత మరియు సామూహిక సద్భావన స్ఫూర్తిని సూచిస్తుంది.

జెడ్ బ్లాక్ ఎల్లప్పుడూ చమత్కారమైన, రాడికల్ మరియు ఫీల్ గుడ్ క్యాంపెయిన్‌లను జనాలకు ప్రతిధ్వనిస్తుంది, అది రెట్రో జెర్సీ లుక్‌లో ఎమ్ఎస్ ధోనితో గేమ్ ఛేంజర్ టివిసి లేదా మొదటి ప్రచారం 'ప్రార్థన హెరాగీ స్వీకర్' కావచ్చు. వారి ఆకాంక్షల సాధనలో,ఈ ప్రచారాలు ప్రార్థనల బలాన్ని స్వీకరించే భావనను ఉదహరించాయి.భారతదేశం అసాధారణమైన ప్రదర్శనతో ప్రపంచ కప్ ముగుస్తున్నందున, జెడ్ బ్లాక్ స్నేహం, ఐక్యత మరియు సామూహిక ప్రార్థనల సారాంశాన్ని సంగ్రహించే హృదయపూర్వక టివిసి ప్రచారాన్ని ప్రారంభించింది. టీవీ కమర్షియల్‌లో ఎంఎస్ ధోని స్నేహితుల బృందంతో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ని ఆస్వాదించడం చూడవచ్చు. సమూహం గేమ్‌లో గోరు కొరికే క్షణాన్ని పంచుకున్నప్పుడు, కెప్టెన్ కూల్ కష్ట సమయాల్లో వైరల్ ప్రార్థనల స్ఫూర్తి గురించి మాట్లాడాడు. స్నేహితులతో పంచుకునే సాధారణ క్షణం మన ప్రియమైన క్రికెట్ జట్టుకు హృదయపూర్వక సామూహిక ఆశీర్వాదంగా ఎలా మారుతుందో ఇది అందంగా చిత్రీకరిస్తుంది.

ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, మైసూర్ డీప్ పెర్ఫ్యూమరీ హౌస్ డైరెక్టర్ మిస్టర్ అంకిత్ అగర్వాల్ ఇలా పంచుకున్నారు "దాదాపు దశాబ్దం నుండి జెడ్ బ్లాక్ కుటుంబంలో భాగమైన లెజెండ్, ఎంఎస్ ధోనితో తిరిగి కలుసుకున్నందుకు మేము నిజంగా గౌరవించబడ్డాము. అతని నాయకత్వం మరియు అతను నిలబెట్టిన విలువలు మా బ్రాండ్ నీతితో సంపూర్ణంగా సరిపోతాయి. ఈ డైనమిక్ అసోసియేషన్ ద్వారా, వ్యక్తులు మరియు కమ్యూనిటీలు కలిసి రావడానికి, క్షణాలను జరుపుకోవడానికి మరియు వారి సామూహిక ఆశీర్వాదాలను అందించడానికి మేము స్ఫూర్తిని పొందుతామని ఆశిస్తున్నాము".

# అన్న సమారాధనలో పాల్గొన్న ఎంవీవీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్థానిక జీవీఎంసీ 16వవార్డ్ పాతవెంకోజ పాలెం వద్ద శ్రీ రాధాకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా లివిశాఖ పార్లమెంట్ సభ్యులు,తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త గౌరవనీయులు శ్రీ ఎం.వి.వి సత్యనారాయణ గారు..లి ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు, మహిళలకు అన్న సమాధాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరము గౌరవనీయుల శ్రీ ఎంవివి గారికి అమ్మవారి మండపం కమిటీ నిర్వహకులు అమ్మవారి దర్శనం అనంతరము తీర్థప్రసాదాలు అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు కార్యక్రమంలో 16 వవార్డ్ కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు,20 వ వార్డ్ కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్, 28 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండ,తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు,22 వ వార్డ్ వైసీపీ అధ్యక్షుడు పీతల గోవింద్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హెచ్చరించారు. జి.మాడుగుల మండలం గడుతూరు గ్రామ సచివాలయాన్ని భాగ్యలక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇదివరకు సర్పంచ్ గారు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల మళ్ళీ పునరావృతం అయితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సేవలను మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో భాగంగానే సచివాలయాలు ఏర్పాటు చేసిందని అటువంటి వ్యవస్థలో పనిచేసే అధికారులు సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని చెప్పారు. పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న సదుద్దేశంతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దశగా జగన్మోహన్ రెడ్డి గారు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని ఆయన ఆదర్శాలు, ఆశయాల కను గుణంగా ఇక్కడ నియమింపబడ్డ అధికా రులు, సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక పరిస్థితులను అర్థం చేసుకొని పని చేయాలని సూచించారు. సచివాలయంలో పనిచేసేవాళ్ళు అంతా కూడా మన బిడ్డలేనని చిన్న చిన్న పొర పాట్లు జరిగితే వాటిని సరిదిద్దుకునేందుకు స్థానిక నాయకులు వారికి అవకాశాలు ఇవ్వాలని చెప్పారు. అందరినీ కలుపుకొని పోయే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతిరోజు మధ్యాహ్నం మూడు నుంచి ఐదు గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించి తీరాలని మీ గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలున్న పరిష్కారానికి ఆ స్పందన ఉపయోగపడుతుందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాము గుర్తించిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపిస్తే ప్రస్తుతం దానికి సంబంధించిన పనుల నిధులు కూడా మంజూరయ్యాయని చెప్పారు. త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. జి.మాడుగుల మండలంలోని 17 పంచాయతీలకు తొమిది సచివాలయాలను ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొర్ర పద్మ, సర్పంచ్ మతే అప్పలమ్మ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, జెసిఎస్ ఇంచార్జ్ లంకెల కళ్యాణ్, సచివాలయ కన్వీనర్లు కుమ్మరి చంద్రావతి , బోనంగి మత్స్య కొండబాబు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వా సింగ్ ఎంపిటిసి గబ్బాడి సన్యాసిదొర, సొలభం ఎంపిటిసి కూడా చిన్నారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాంగి ఆంధ్రయ్య, వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు తమర్బ శంకర్రావు, మసాడి గంగరాజు, కొండపల్లి మత్స్య రాజు, కోరపు కొండబాబు, వంతల రమణ, వంతల కృష్ణారావు, సప్ప అర్జున్, కూతంగి వెంకటరమణ, మత్స్యకొండ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ పడాల్, ఎంపీడీవో జయసాగర్, ఎమ్మార్వో అప్పలస్వామి, సీఐ సత్యనారాయణ, జేఈ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఇచ్చారు పనులు మరిచారు?



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహం వద్ద నిరుపయోగం లో ఉన్న మరుగుదొడ్లను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు శనివారం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతి గృహంలో నిరుపయోగంలో ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని పలు మార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రం రూపంలో అనేక సార్లు విన్నవించిన ఫలితం లేక పోవడంతో గత నాలుగు నెలల క్రితం వసతి గృహం విద్యార్థులతో పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నా చేపట్టడంతో అధికారులు స్పందించి నెల రోజులలో మరుగుదొడ్లను బాగుచేస్తామని హామీ ఇచ్చి నిధులు విడుదల చేసినప్పటికి ఇప్పటి వరకు కాంట్రాక్టు తీసుకొన్న గుత్తేదారుడు పనులు ప్రారంభించకపోవడంలో అధికారుల నిర్లక్ష్యమే కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు,హాస్టల్ లో సుమారు 400 మంది పైగా విద్యార్థులు ఉన్నారని,మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరు బయట వెళ్లలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , హాస్టల్ లో రన్నింగ్ వాటర్ స్నానానికి లేకపోవడంతో కళాశాలకు సమయానికి వెళ్లలేక పోతున్నారని,కాబట్టి కాంట్రాక్టు తీసుకొన్న గుత్తేందారుడు వెంటనే పనులు ప్రారంభించెలా అధికారులు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో విద్యార్థులతో కలిసి భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర, నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున, పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీ కృష్ణ,స్టూడెంట్ పర్ సేవ కన్వీనర్ భగ్రీయ మహేష్, నగర కార్యవర్గ సభ్యుడు గిర్లియ బాబ్జి, రిషి, చందు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో .......!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



సెల్ : 8522825622 మాకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

పండిట్ మధన్‌మోహన్ మాలవ్య, లాలలజపతిరాయ్, నవీన్ చంద్ర రామ్, వినాయక్ ధామోదర్ సావర్కర్‌లు కలిసి అఖిల భారత హిందూ మహాసభను ప్రారంభించారు.

ఇలా స్వాతంత్రానికి పూర్వమే 1885లో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ నుండి అనేకమంది ప్రముఖ నాయకులు బయటకు వచ్చి అనేక సంస్థలను ప్రారంభించారు. అంటే కాంగ్రెస్ అన్ని ముక్కలైందన్నమాట. అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఒక ముక్కగా, అనేక ముక్కలుగా అనేక పార్టీలు ఏర్పడ్డాయి.

మొట్టమొదటిసారి "స్వాతంత్ర్యం నా జన్మహక్కు" అని స్వరాజ్య సాధనే నా లక్ష్యం అని ప్రకటించిన నాయకుడు శ్రీ బాలగంగాధర తిలక్. దీనికి లాలాలజపతి రాయ్, బిపిన్ చంద్రపాల్‌లు సమర్ధించారు. వీరు హింస, అతివాదాన్ని ప్రోత్సహిస్తున్నారని గోపాలకృష్ణ గోఖలే విమర్శించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ 1907 వ సం.లో రెండు ముక్కలైంది.

ఇదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగాలలోను, నియోజక వర్గాలలోను ప్రత్యేక గుర్తింపు కోరుతూ ముస్లిమ్ ప్రతినిధులు వైస్రాయిని కలసి వినతి పత్రాలు సమర్పించారు. దానికి బ్రిటీష్ ప్రభుత్వం ముస్లిమ్‌లకు ప్రత్యేకించిన ప్రాతినిధ్య స్థానాలను పెంచింది. దీనితో 1909 లో 'ముస్లిం లీగ్ పార్టీ' ఆవిర్భవించింది. ఈ రకంగా భారత రాజకీయ చరిత్రలో మతప్రాతిపదికగా ఒక పార్టీ ఏర్పడింది. 1919 వ సం.లో భారత ప్రభుత్వ చట్టాన్ని బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీంట్లో భారతదేశం నుండి ఎన్నుకోబడిన శాసనకర్తలు, బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన అధికారులు అధికారాన్ని కలిసి పంచుకున్నారు.

అప్పటి వరకు దేశం మొత్తానికి ఏకైక ప్రతినిధులుగా ఉన్న కాంగ్రెస్ పెద్దలకు ముస్లిమ్ లీగ్ పార్టీ ఏర్పడటంతో ఎక్కడ తమ స్థానం పోతుందో అని ముస్లిం బుజ్జగింపులు, ముస్లిం సంతుష్టీకరణ ద్వారా కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశ ప్రజలకు ప్రతినిధులుగా ఉండేందుకు మైనార్టీ అనుకూల పార్టీగా మార్పుచెంది, మహాత్మాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీగా అవతరించింది. కానీ! ఆ విషయం బయటికి కనబడకుండా ఉండడానికి సర్వమత సమానత్వం, సత్యం, ధర్మం, అహింశ మొదలైనవి అడ్డం పెట్టుకోబడింది. అంతటితో ఆగలేదు. ఆఖరికి రఘుపతిరాఘవ రాజారాం పతీత పావన సీతారామ్ అనే భజనలోకి అల్లాను కూడా చేర్చేవిధంగా ముస్లింల బుజ్జగింపులు, సంతుష్టీకరణలు జరిగాయి. ఎన్ని చేసినా కాంగ్రెస్ పెద్దలు ముస్లింలను ఎంత కాగలించుకున్నా, ముస్లిమ్‌ల డిమాండ్‌లు మాత్రమే నెరవేరాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ఏర్పడ్డాయి. దేశం ముక్కలైంది. అయినా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అనుకూల విధానాలనే స్వతంత్ర భారతదేశంలో కూడా అనుసరిస్తూ వచ్చింది, వస్తోంది.

మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి వచ్చిన తరువాత ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరారు. మితవాద నాయకుడు గోపాల కృష్ణ గోఖలే గాంధీకి మార్గదర్శకుడై కాంగ్రెస్ పగ్గాలను గాంధీ చేతులలో పెట్టారు. ఎందుకంటే! సహాయ నిరాకరణోద్యమం, సత్యాగ్రహం, అహింస మొదలైన నినాదాలతో గాంధీ మితవాద కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ స్థానానికి చేరుకున్నారు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకులను, ప్రజలను తనదైన శైలిలో ప్రభావితం చేస్తూ తనకు అనుకూలంగా పరిస్థితులను, రాజకీయాలను మలచుకున్నారు.

బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించిన అనేకమంది విప్లవకారులను, స్వతంత్ర సమరయోధులను, నాయకులను శిక్షించడం ప్రాణాలు తీయడం చేశారు. కానీ! ఏ ఒక్క ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకుడిని బ్రిటీష్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టలేదు. జైలులో పెట్టినా రాజభోగాలతోనే వారికి వసతులు కల్పించింది. అందుకు కారణం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ బ్రిటీష్ ప్రభుత్వంతో యుద్ధం చేయటానికి ప్రారంభించబడలేదు కాబట్టి! ఏదైనా అడగడం, చర్చించడం, ఇరుకున పెట్టడం పంచుకోవడం వంటి ధోరణిలోనే కాంగ్రెస్ స్వాతంత్ర్యం ఉద్యమం సాగింది.

అందుకే దేశ స్వాతంత్ర్యం కూడా బేరసారాలతోనే పూర్తిచేశారు. సంప్రదింపులు, ఒప్పందాలే కానీ, ఎదిరించడాలు, తరిమి వేయడాలు, లాక్కోడాలు, డిమాండ్ చేయడాలు జరగలేదు.

ఇలా వచ్చిన స్వాతంత్ర్యంతో గాంధీ అనుకూల నాయకులు అధికారాన్ని చేజిక్కించుకొని అటు పార్టీలోను, ఇటు ప్రభుత్వంలోను తమదైన ముద్రవేశారు.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ పార్టీని శాసించిన గాంధీ, నెహ్రూల లక్ష్యం అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌ను తరతరాలు తమ వారసులకు ఆస్థిగా అందించడం తాము అంతర్జాతీయ గుర్తింపు పొందటం.

అంతేకానీ! దేశం, జాతి, భాష, సంస్కృతి, సాంప్రదాయాలు, ఏమైపోయినా కాంగ్రెస్ పార్టీకి ఏమీ అక్కరలేదు. గాంధీ పేరుతో దేశంలో నెగ్గుకు రావటానికి ఎన్ని తరాలు మారినా ఎన్ని వంశాలు, కులాలు, మతాలు, ప్రాంతాలు మారినా వారిపేరు చివర గాంధీని మాత్రం తోకలా తగిలించుకొని 136 సం.ల ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు సారధ్యం వహించేస్తున్నారు.

ఇదే ఈనాటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్యం. పార్టీ ఏమైపోయినా, దేశం ఏమైపోయినా, సమాజం ఏమైపోయినా, జాతి ఏమైపోయినా నాయకత్వానికి అవేమీ పట్టవు. వారికి కావలసింది ఒక్కటే కాంగ్రెస్ పార్టీ సారధులుగా వంశపారం పర్యంగా వస్తున్న హక్కును, హోదాను పట్టుకొని వేలాడ్డమే. ఇది పార్టీ అధిష్టానం తీరయితే, రాష్ట్ర నాయకత్వాలకు విధేయతే వారి అర్హత. వెరశి అధికారమే పరమావధి. లేకున్నా పార్టీ పదవులే భుజకీర్తులు వందిమాగధులుగా మీడియాను ప్రక్కన పెట్టుకొని దేశంలో సమాంతర రాజకీయాలను నెరుపుతున్నారు. అధికారం చేతులు మారి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడి వారు ప్రతి పక్షంలో కూర్చొన్నా కూడా వాళ్ళ సొంత కుర్చీలో ఎవరో పరాయివారు కూర్చున్నారనే ధోరణే ఆ గాంధీ పేరుపెట్టుకొని పార్టీని నడిపిస్తున్న వార్లలో కనిపిస్తుంది. అంతేకానీ ప్రజాస్వామ్యంలో పౌరులంతా సమానమని కానీ! పార్టీలు అన్నీ సమానం అని కానీ భావన ఏకోశాన లేదు.

(మిగతా రేపటి సంచికలో)

# ఢిల్లీని కమ్మేసిన విషపూరిత పొగమంచు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం కోరల మధ్య నలిగిపోతోంది. వరుసగా మూడోరోజు వాయు కాలుష్యం అతి తీవ్రస్థాయిలోనే ఉంది. శనివారం ఉదయం వాయునాణ్యత సూచీ (ఏక్యూఐ) 504కి చేరింది. అయితే, జహంగీర్‌పురి ప్రాంతంలో ఈ సూచీ 702, సోనియా విహార్‌లో 618కి పడిపోవడం పరిస్థితి తీవ్రతను వెల్లడిచేస్తోంది. విషపూరిత పొగమంచు దేశ రాజధానిని కమ్మేసింది. ఈ పరిస్థితుల మధ్య ఆట గాళ్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు ట్రెనింగ్ సెషన్‌ను రద్దు చేసుకుంది.

ఢిల్లీలో విష వాయువుల గాఢత ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితుల కంటే 80 రెట్లు ఎక్కువగా ఉండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యం కారణంగా ఢిల్లీలో దగ్గు, జలుబు, గొంతు ఇన్ఫెక్షన్లు, కంటి దురదతో ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ సీజనులో ఇలా కాలుష్య తీవ్రత పెరగడం ఇదే తొలిసారి. దీంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాన్ని అతి తీవ్ర కాలుష్య జోన్‌గా గుర్తించారు. రెండు వారాల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని శాస్త్రవేత్తలు హెచ్చరిం చారు. చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం, అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఈ కాలుష్యానికి కారణమయ్యాయి.

**బాబోయ్! పాస్‌పోర్టును ఇలా కూడా వాడతారా!**

**యోగిజీ, వాటిని రానివ్వకండి: ఢిల్లీ మంత్రి**

'ప్రస్తుతం ఢిల్లీలో సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ బస్సులే తిరుగుతున్నాయి. కానీ యూపీ నుంచి నిషేధిత బీఎస్3, బీఎస్4 వాహనాలు ఆనంద్ విహార్ డిపోకు వస్తున్నాయి. విపరీతంగా పొగను వదిలే ఆ వాహనాలను పంపొద్దని యూపీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను' అని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను అభ్యర్థించారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని గోపాల్ రాయ్ కోరారు. అలాగే ఉత్తర భారతమంతా ఇదే పరిస్థితి ఉందని అన్నారు.

ప్రస్తుతం భారత్ వన్డే ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తోంది. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఢిల్లీ వేదికగా నవంబర్ 6న ఆఖరి మ్యాచ్ జరగనుంది. బంగ్లాదేశ్-శ్రీలంక తలపడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే ఇరు జట్లు ఢిల్లీ చేరుకున్నాయి. అయితే, కాలుష్య తీవ్రత కారణంగా బంగ్లాదేశ్ జట్టు ట్రెనింగ్ సెషన్‌ను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. 'షెడ్యూల్ ప్రకారం శుక్రవారం సాయంత్రం ఈ ట్రెనింగ్ సెషన్ జరగాల్సింది. మాకు ఇంకా శిక్షణకు సమయం ఉండటంతో ఈ పరిస్థితుల మధ్య ఎలాంటి ఛాన్స్ తీసుకోదల్చుకోలేదు' అని బంగ్లా టీమ్ డైరెక్టర్ వెల్లడించారు.

# ఏడాదికి ఒక్కసారే శ్రీవారిని దర్శించుకుంటా



తిరుమల: ఏడాదికి ఒక్కసారి మాత్రమే కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకోవాలని నిర్ణయం తీసుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్న వెంకయ్య ఆపై మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించడం ఎంతో తృప్తిని కలిగించిందన్నారు. దేశం అన్ని విధాల అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించానని తెలిపారు. శ్రీవారి సన్నిధిలో ఎవరు కూడా రాజకీయాల ప్రస్తావన తీసుకురాకూడదని తెలిపారు. ఉపరాష్ట్రపతిగా పదవి విరమణ పొందిన తర్వాత ఎక్కడ కూడా రాజకీయాలు మాట్లాడకూడదని తాను నిర్ణయం తీసుకున్నట్లు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# టీటీడీ ఈవో ధర్మారెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం



తిరుమల: ధైర్యం ఉంటే పార్వేట మండపం వద్దకు వచ్చి నిర్మాణం బాగా లేదని చెప్పగలరా అంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ తేదీ, సమయం చెబితే అర్కాలజీ అధికారులతో కలిసి పార్వేటి మండపం పరిశీలనకు వస్తానన్నారు. మరమ్మతుల పేరుతో ప్రాచీన కట్టడాలను టీటీడీ కూలదొయ్యకూడదని హితవుపలికారు. టీటీడీ చేస్తున్న అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదన్నారు. పురాతన మండపాలను జీర్ణోద్ధరణ చేసే సమయంలో టీటీడీ అర్కాలజీ అధికారులను సంప్రదించాలన్నారు. ఆర్కాలజీ అధికారుల సూచనలు మేరకు టీటీడీ జీర్ణోద్ధరణ పనులు చేయాలని భానుప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జగన్ మద్యం కుంభకోణంపై బీజేపీ అధిష్టానం ఫోకస్



ఢిల్లీ : ఏపీ సీఎం జగన్ మద్యం కుంభకోణంపై బీజేపీ అధిష్టానం దృష్టి సారించింది. హై కోర్టులో పిల్ దాఖలు చేయాలని ఏపీ బీజేపీ నేతలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీజేపీ నేతలు పిల్‌ను సిద్ధం చేస్తున్నారు. జగన్ మద్యం కుంభ కోణంపై సీబీఐ విచారణ జరిపించాలని అమిత్ షాకు పురందేశ్వరి లేఖ రాశారు. తమ చేతికి మట్టి అంటకుండా కోర్టుల ద్వారానే జగన్ మద్యం కుంభకుణం వెలుగులోకి తీసుకురావాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. మద్యం కుంభ కోణంపై పురందేశ్వరి, విజయసాయిల మధ్య మాటల యుద్ధం పెరుగుతోంది. విజయసాయి బెయిల్ రద్దు చేయాలని సీజేఐకే పురందేశ్వరి లేఖ రాసిన విషయం తెలిసిందే. విజయసాయి బెయిల్ రద్దుపై సీబీఐ కోర్టుని కూడా పురందేశ్వరి ఆశ్రయించనున్నారు. ప్రస్తుతం పురందేశ్వరి లేఖపై అమిత్ షా ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

అంతకు ముందు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై భారత ప్రధాన న్యాయమూర్తికి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఫిర్యాదు చేశారు. ఆయన బెయిల్ రద్దు చేయాలని పురందేశ్వరి కోరారు. విజయసాయి పలువురిని బెదిరిస్తూ అక్రమాలకు దిగారని ఆరోపిస్తున్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్‌చార్జిగా వున్న సమయంలో కడప గూండాలను దించి అక్కడ భూ ఆక్రమణలకు పాల్పడ్డారని పురందేశ్వరి పేర్కొన్నారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన సమయంలో ఆయన గుండెపోటుతో మరణించారని ప్రజలను తప్పు దోవ పట్టించారన్నారు. ఆయనపై ఉన్న కేసుల వివరాలను పురందేశ్వరి పేర్కొన్నారు.

# రుషికొండ పిటీషన్ డిస్మిస్-మేం జోక్యం చేసుకోం



**న్యూఢిల్లీ:** విశాఖపట్నంలోని రిషికొండ నిర్మాణాలపై విజయవాడకు చెందిన పర్యావరణవేత్త లింగమనేని శివరామప్రసాద్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశంపై ఇప్పటికే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌తో పాటు హైకోర్టులోనూ కేసు విచారణ జరుగుతున్నందున అక్కడే తేల్చుకోవాలంటూ పిటిషనర్‌కు తేల్చి చెప్పింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పిటిషన్‌లో ప్రజా ప్రయోజనాలు ఏమున్నాయని ప్రశ్నించింది. ఇది రాజకీయ ప్రేరేపిత వ్యాజ్యంలా ఉందని, సుప్రీంకోర్టు రాజకీయాలకు వేదిక కాదని స్పష్టం చేసింది. ముఖ్యమంత్రిని రిషికొండకు వెళ్లొద్దంటారా అంటూ ధర్మాసనం నిలదీసింది.

ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ ఇందులో పర్యావరణ అంశాలున్నాయని చెప్పే ప్రయత్నం చేశారు. అయినా సరే చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ విచారణకు అనుమతించలేదు. పిటిషన్ సహేతుకంగా లేదని పేర్కొంటూ డిస్మిస్ చేశారు. పిటిషన్ పూర్వాపరాల్లోకి వెళ్తే, విశాఖలోని రిషికొండపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలపై ప్రతిపక్షాలు మొదటి నుంచి విమర్శలు చేస్తున్నాయి.

గతంలో హరిత బీచ్ రిసార్ట్ పేరుతో ఉన్న నిర్మాణాలను తొలగించి అక్కడ పర్యాటక శాఖ చేపట్టిన నిర్మాణాల కోసం పరిమితికి మించి తవ్వకాలు జరిపారని ఆరోపణలు వచ్చాయి. వీటిపై లింగమనేని శివరామప్రసాద్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోస్టల్ రెగ్యులేటరీ జోన్ నిబంధనలను ఉల్లంఘిం చారని ఆరోపిస్తూ న్యాయపోరాటం ప్రారంభించారు.

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 2015ను రద్దు చేయాలని కోరారు. రిషికొండపై తదుపరి ఎలాంటి నిర్మాణాలు జరపకుండా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై హైకోర్టులో ఒక కమిటీని నియమించింది. తదుపరి విచారణ నవంబర్ 29కి వాయిదా వేసింది. అక్కడ కేసు విచారణ పెండింగులో ఉండగా పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టులోనే తేల్చుకోవాల్సిందిగా సూచించారు.

# ఆంధ్ర ప్రదేశ్ లోని మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి యొక్క యూజర్ చార్జీలు



అద్భుతమైన హాస్పిటల్- సరిహద్దు జిల్లాల తెలంగాణ సోదరులు కూడా ఈ సేవలు ఉపయోగించుకోవచ్చు- అతితక్కువ చార్జీలు- ఓపీ కేవలం పది రూపాయలు-

ఆ పది రూపాయల ఫీజ్ తోనే జనరల్ మెడిసిన్, ఆర్థో, eye, ent, దంత వైద్యం, స్కిన్ లాంటివి చూపించుకోవచ్చు.

న్యూరో విభాగం ఇంకా ప్రారంభం కాలేదు. అతిత్వరలో పూర్తిగా ఆపరేట్ చేస్తారు. అలాగే క్యాంటీన్ కూడా చాలా నీట్ గా మెయింటైన్ చేస్తూ రుచికరమైన ఆహారం 75 రూపాయలకే. బయట 5 నుంచీ 10 వేల రూపాయలు అయ్యే టెస్టులు కేవలం 500 నుంచీ 600 రూపాయలు మాత్రమే. విజయవాడ నుంచీ హాస్పిటల్‌కు బస్సులు ఉన్నాయి.

మంగళగిరి బస్ స్టాండ్ నుంచి బస్సులు ఉన్నాయి కేవలం 10 రూపాయలు. ఆటో ఐతే 30 నుంచి 50 రూపాయలు. అత్యంత శుభ్రత పాటిస్తు న్నారు. డాక్టర్స్ కూడా అంకిత భావంతో పని చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు వెళ్తే మధ్యా హ్నానికి బయటకు రావొచ్చు. ఈ అద్భుతమైన హాస్పిటల్‌ను పూర్తిగా వినియోగించుకుందాం. వివిధ టెస్టులు వాటికి అయ్యే చార్జీలు కింద ఉన్నాయి.

**వినియోగదారు ఛార్జీలు:** AIMS మంగళగిరి

కన్సల్టేషన్ ఫీజు - రూ.10,

పూర్తి రక్త గణన (Hb, TLC, DLC) - రూ.135. ఉపవాసం & రాండమ్ బ్లడ్ షుగర్- రూ.24+24, లివర్ ఫంక్షన్ టెస్ట్ - రూ.225, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ - రూ.225, లిపిడ్ ప్రొఫైల్ - రూ.200, థైరాయిడ్ ప్రొఫైల్ - రూ.200, ECG - రూ.50, ఛాతీ ఎక్స్-రే - రూ.60, మామోగ్రఫీ -రూ.630, అల్ట్రాసోనోగ్రఫీ - రూ.323, మూత్ర విశ్లేషణ - రూ.35, HIV ర్యాపిడ్ టెస్ట్ - రూ.150, HBs Ag ర్యాపిడ్ టెస్ట్ - రూ.128, అందుబాటులో ఉన్న ఇతర పరీక్షల రేట్లు బిల్లింగ్ విభాగంలో ఉన్నాయి (కౌంటర్ నంబర్ 06).

# నేడు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు నమోదు, సవరణలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశముల ప్రకారం ది 04.11.2023 మరియు 05.11.2023 న ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సదరు కార్యక్రమం నందు ది.01.01.2024 నాటికీ 18సం. వయస్సు నిండే పౌరులు నూతనంగా ఓటు హక్కు పొందుటకు ఫారం-6, ఓటు తొలగింపుల కొరకు ఫారం-7, ఓటు గుర్తింపు కార్డులో సవరణలు, మార్పులు చేర్పులు కొరకు మరియు ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రంనకు మార్పు కొరకు, అదేవిధముగా ఒక నియోజక వర్గం నుండి మరొక నియోజక వర్గంనకు ఓటు బదిలీ చేయుటకు ఫారం-8, క్లెయిమ్స్‌లను స్వీకరించుటకు సంభందిత పోలింగ్ కేంద్రం వద్ద బూత్ స్థాయి అధికారులు ఫారం 6, ఫారం 7, మరియు ఫారం 8లతో ఉదయం గం.09.00ల నుండి సాయంకాలం గం.05.00ల వరకు అందుబాటులో ఉంటారు. కావున ఈ అవకాశాన్ని పౌరులు వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల అధికారి కోరారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్నారని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి అన్నారు. అనకాపల్లి జిల్లా అనకాపల్లి జీవిఎంసి 80వ వార్డ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వున్న అన్ని వార్డులను ఎంపీ సత్యవతి పరిశీలించారు. డాక్టర్లు చేస్తున్న వైద్య పరీక్షలు ఏవిధంగా చేస్తున్నారు అనే విషయాలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక వైద్య విప్లవాన్ని తీసుకువచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, ఇన్‌చార్జ్ కొణతాల భాస్కర్, డాక్టర్లు, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నవోదయ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి పైలా



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామం లో పోటీ పరీక్షల నిమిత్తం గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు శనివారం ఏయిమ్స్ అకాడమీ కాంపిటీటివ్ కోచింగ్ సెంటర్ ను మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాథరావు ప్రారంభించారు. నవోదయ మరియు సైనిక్. స్కూల్ పోటీ పరీక్షకు విద్యార్థుల ప్రతిభ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్కువ ఫీజులతో ఈ కోచింగ్ సెంటర్ ను పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు అకాడమీ అధ్యాపకులు వర్రీ చంద్రశేఖర్ తెలిపారు.

## శ్రీ కృష్ణ భగవానుడు గుడికి శంకుస్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట మండలం, పరవాడపాలెం గ్రామ శివారు ఉగ్గిన పాలెం గ్రామంలోలి తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణ భగవానుడు గుడి శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గొంతిన శ్రీనివాసరావు గుడి నిర్మాణం కోసం 50వేల రూపాయిల చెక్కు ఆయన చేతుల మీదుగా వారికి అందజేశారు.అనంతరం వారిని యాదవ సంఘం యువకులు, మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ డైరెక్టర్లకు ఘన సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా నియమింపబడిన మొల్లి అప్పారావుని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ పీతల మహేష్ గారు సీనియర్ మహిళా నాయకురాలు పద్మారాణి మహిళా. అధ్యక్షురాలు శశికళ.బీసీ సెల్ అధ్యక్షులు పైడి శ్రీనివాస్.ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు ఈశ్వరరావు. మైనార్టీసెల్ అధ్యక్షులు నిజాముద్దీన్. సేవాదళ్ అధ్యక్షులు సాసుబిల్లి కృష్ణ. సచివాలయం కన్వీనర్లు రావుల ఎస్.ఐ. అప్పలనాయుడు.రమేష్ భాష.స్వాతి. చంద్రకళ. బేగం. చంద్రరావు. ఒమ్మిశ్యాం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## 22వ వార్డు అభివృద్ధి ధ్యేయం : పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో మంగాపురం కాలనీ, చర్చి లైన్ వీధిలో 100 మీటర్ల వరకు సీసీ రోడ్డు జీవీఎంసీ శాంక్షన్ చేయడం జరిగింది ఈ యొక్క అభివృద్ధి పనిని దగ్గరుండి పరిశీలిస్తున్న పీతల గోవింద్, 22వ అధ్యక్షులు & డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బీ.ఒమ్మి శ్యామ్, కుదాభాష, నిజాముద్దీన్, స్వాతి, రావలు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం ఎంత తెచ్చినా కొనుగోలు చేయాలి



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** రైతులు కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం తెచ్చినా కొనుగోలు చేయాలని, సివిల్ సప్లయిస్ కమిషర్ హనుమంతు అరుణ్‌కుమార్ ఆదేశించారు. రైతు పూర్తిగా సంతృప్తి చెందేవిధంగా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో శనివారం ఆయన పర్యటించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సమీక్షించారు.

ముందుగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, జిల్లాలోని పరిస్థితిని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించేందుకు చేస్తున్న ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఏడాది సుమారు 4,63,624 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. దీనిలో స్థానిక అవసరాలు పోనూ, మార్కెట్‌కు సుమారుగా 4,05,200 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, దీనిలో దాదాపు 3,41,000 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు వివరించారు. జిల్లాలో 510 రైతుభరోసా కేంద్రాలు ఉన్నాయని, 246 క్లష్టర్లుగా ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబరు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని చెప్పారు.

కమిషనర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, లక్ష్యానితో సంబంధం లేకుండా రైతులు ఎంత ధాన్యం తెచ్చినా కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు మేలు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రైతు సంతృప్తి, సంతోషం మన లక్ష్యాలు కావాలని సూచించారు. మిల్లు సామర్థ్యం బట్టే లక్ష్యాలు కేటాయించాలని, ఎక్కువ బ్యాంకు గ్యారంటీ ఇచ్చినా, సామర్థ్యం కంటే అదనంగా ధాన్యం కేటాయించవద్దని స్పష్టం చేశారు. ఒక్కో ఆర్‌బికె కి 10 నుంచి 15 వాహనాలను కేటాయించాలని, ప్రతీ వాహనానికి జిపిఎస్ పరికరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోనె సంచులు, లేబర్ ఖర్చులను రైతులే చెల్లిస్తే, వారికి జమ చేస్తామని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 5 రోజుల్లోనే రైతులకు డబ్బు చెల్లించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

సమీక్షా సమావేశంలో డిఎస్‌ఓ మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డిఎం మీనాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు, ఉద్యాన శాఖాధికారి జమదగ్ని, ఇతర జిల్లా అధికారులు, సివిల్ సప్లయిస్ డిటిలు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ లోగా కులగణన లెక్కలు చేపట్టాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుల గణన కులాల వారి లెక్కలు తేల్చటానికి ఆమోదించినందుకు స్వాగతిస్తున్నాం అనిఅల్ ఇండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడువిల్లూరి పైడారావు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కులాల వారి జనాభా లెక్కలు ఎన్నికలు నోటిఫికేషన్ కి ముందుగా తయారు చేయించి రాబోయే ఎన్నికలలో బీసీ కులాల వారికి కుల ప్రాతిపదికన ఎన్నికలలో సీట్లు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పైడారావు ఒక ప్రకటన ద్వారా కోరారు.ఈ ప్రభుత్వానికి బీసీల మీద అభిమానం ఉంటే డిసెంబర్ మాసంతానికి లెక్కలు పూర్తిగా తేల్చాలి క్యాబినెట్లో తీర్మానం చేసి బీసీలను మోసం చేయకుండా చిత్త శుద్ధితో ప్రభుత్వం బీసీలకు చట్టసభలలో అధిక శాతం సీట్లు ఇచ్చిన్యాయం చేయాలని కోరారు

బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ 6 మాసాల క్రితం బీసీగణాంకాలను తయారు చేయించి బీసీ వర్గాలకు న్యాయం చేకూర్చారని ఈ సందర్భంగా పైడారావు తెలియ జేశారు

కళ్ళబొల్లి మాటలతో ప్రకటనలతో బీసీలను మోసం చేస్తే రాబోయే ఎన్నికలలోతగిన గుణపాఠం చూపిస్తారని పైడారావు అన్నారు

డిసెంబర్ నాటికి లెక్కలు తేల్చి రాష్ట్రంలో అధిక శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తే తప్పకుండా మద్దతు ప్రభుత్వానికి తెలియజేస్తామని ఈ ప్రకటన ద్వారా పైడారావు అన్నారు.

# తప్పులు లేని జాబితాలను తయారు చేయాలి



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల జాబితాలలో ఎలాంటి తప్పులు లేని ఖచితమైన జాబితాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎల్.ఓ లను ఆదేశించారు. పోలింగ్ సమయం లో ఓటర్ల జాబితాల కు పూర్తి బాధ్యత బి.ఎల్.ఓ లదేనని తెలిపారు. కే.ఎల్. పురం లోని 23, 24 పోలింగ్ స్టేషన్లను, గొట్లం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ని పోలింగ్ కేంద్రం వద్ద జరుగుతున్న సమ్మరీ రివిజన్ లో భాగంగా జరుగుతున్నా స్పెషల్ కాంపెయిన్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. బి.ఎల్.ఓలను అడిగి ఓటర్ల జాబితాలను పరిశీలించారు. జాబితాలో అక్కడక్కడ ఫోటో లు లేకుండా ఉన్న ఓటర్ల ను గమనించి ఫోటో లను తప్పకుండా అప్లోడ్ చేయాలని సూచించారు. ఫారం 6 , ఫారం 8 లు ఎన్నెన్ని వచ్చాయి ఎలా పరిష్కరించారని ప్రశ్నించారు. 100 ఏళ్ళు దాటినా వారు ఎంత మంది ఉన్నారని అడిగారు. డెత్ ఓటర్లు డూప్లికేషన్లు లేకుండా చూడాలని, స్పెషల్ కాంపెయిన్ తర్వాత ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాల క్రాస్ చెక్ చేసి చూడాలని అన్నారు. ఇరు పార్టీల బి.ఎల్.ఎ లతో మాట్లాడి స్పెషల్ కాంపెయిన్ ఎలా జరుగుతుందని అడిగారు. అర్హులైన వారందరిని ఓటర్లు గా చేర్పించాలని కోరారు.

గొట్లాం జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్.ఎం తో మాట్లాడారు. బయట ఎందుకు తరగతులను నిర్వహిస్తున్నారని అడిగారు. నాడు నేడు భవనాల నిర్మాణం లో ఉన్నాయని, 10 తరగతి, 9 వ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని హెచ్. ఎం తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్న క్యాబినెట్ నిర్ణయం హర్షనీయమని ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు కొయిలాడ చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి చాగంటి సర్వరావు (అవ్వ), కోశాధికారి డి రామచంద్రరావు కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు.ఈ మేరకు వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అక్రిడేషన్ ఉన్న జర్నలిస్ట్ లు అందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అక్రిడేషన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రివర్గం ఆమోదం తెలపడం శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు జర్నలిస్టులు అందరి తరపున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, ఏపీ క్యాబినెట్ మంత్రులకు ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# దొంగ ఓట్ల చేరికలను గుర్తించాలి-పప్పల చలపతిరావు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో గల టీడీపీ కార్యాలయంలో శనివారం నాడు మున్సిపల్, మండల బూత్ ఇంచార్జ్ ల శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లో మరణించిన వారి పేర్లు తొలగించాలని, అలాగే దొంగ ఓట్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, కార్యనిర్వాహ కార్యదర్శి రాజన్న సూర్య నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ,మాజీ వైస్ ఛైర్మన్ కొటారు సాంబ,కరణం రవి కుమార్, ఐటీడీపీ పెయ్యల రామకృష్ణ, రాజనా వెంకు నాయుడు,మాజీ కౌన్సిలర్ పందూరి శ్రీను, గొర్లి బాబురావు, దుప్పట్ల శంకరరావు, ఎద్దుశంకర్, ఎల్లపు శ్రీను, సుబ్బయ్య నాయుడు, ప్రగడ రమణ, కాళ్ళ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబాల్ని పరామర్శిస్తున్న జనసేన పార్టీ నాయకులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం తునివలస గ్రామపంచాయతీ నరసాపురం గ్రామంలో రెండు తాటాకు ఇల్లు అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యాయి. వాళ్ల కుటుంబాన్ని ఈరోజు భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల నాగ సందీప్ భీమిలి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు బివి కృష్ణయ్య జనసేన పార్టీ సీనియర్ నాయకులు సకారి శీను బాబు పద్మనాభ జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ సభ్యులు పాల్గొని ఆ కుటుంబాలకు పరామర్శించి కొన్ని వస్తువులు పంపిణీ చేశారు.

# 2024 ఎన్నికలకు సిద్ధం

### 17,542 మంది సిబ్బంది అవసరం : కలెక్టర్

శ్రీకాకుళం, నవంబర్ 3: జిల్లాలో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల నిర్వహణ ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుంచి శుక్రవారం ఉదయం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ అర్.రాధికతో కలసి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 2357 పోలింగ్ స్టేషన్లను గుర్తించామని, సాయుధ భద్రత దళాలు మినహా 11,313 మంది పోలింగ్ ఆఫీసర్లతో కలిపి 17,542 మంది సిబ్బంది, పోలీసు వాహనాల మినహా 600 వరకూ వివిధ రకాల వాహనాలు అవసరమని గుర్తించామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది కోసం 9 శిక్షణా కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కోసం 8 డిస్పాచ్ కేంద్రాలు, తిరిగి వాటిని స్వీకరించేందుకు 8 కేంద్రాలని, 16 స్ట్రాంగ్ రూమ్ లను, 17 కౌంటింగ్ సెంటర్లను ఇప్పటికే గుర్తించామని వివరించారు.

ఆయా కేంద్రాల వద్ద పోలీసు భద్రత కోసం 1300 మందిని సిబ్బంది నియమించనున్నట్లు జిల్లా ఎస్పీ రాధిక పేర్కొన్నారు. మొబైల్ సిగ్నల్స్ లేని 13 (పాతపట్నం 12, పలాస 1) పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, రానున్న రెండు మూడు నెలల్లో అక్కడ కొత్తగా సెల్ ఫోన్ టవర్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న 15 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వివరించారు. వచ్చే డిసెంబర్ నెలాఖరుకు పోలింగ్ సిబ్బందికి శిక్షణలు పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ 2019లో ఎన్నికల సందర్భంగా 672 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ రూ.53 లక్షలు విలువైన మద్యం సీజ్ చేసామని, 437 కిలోల గంజాయిని పట్టుకుని కేసులు నమోదు చేశామని వివరించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుంచే పటిష్టమైన, కట్టుదిట్టమైన నిఘాను పెట్టనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు, అదనపు ఎస్పీ తిప్పేస్వామి తదితరులున్నారు.

# విజయసాయి బెయిల్ రద్దు చేయండి

### సీజేఐకి పురందేశ్వరి లేఖ

**ఢిల్లీ:** వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి లేఖ రాశారు. పదేళ్లుగా బెయిల్‌పై కొనసాగుతూ సీబీఐ, ఈడీ కేసుల విషయంలో విజయసాయి షరతులు ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై ఇప్పటికే 11 అభియోగాలు, పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు లేఖతో పాటు ఐదు దస్త్రాలు, విజయసాయి కేసు వివరాలు, భూకుంభకోణాలపై ప్రత్యేక కథనాలను పురందేశ్వరి జతచేశారు.

**పదే పదే వాయిదాలతో విచారణకు రాకుండా..**

అధికారంలో ఉన్న సీఎం జగన్, ఎంపీ విజయసాయి రెడ్డి వంటి వ్యక్తులు 10 ఏళ్లకుపైగా బెయిల్‌పై కొనసాగుతున్నారని తన లేఖలో పురందేశ్వరి పేర్కొన్నారు. వీరు ప్రతి కేసులోనూ విచారణ జరగకుండా ఆలస్యం చేస్తూ నిరోధిస్తున్నారని ఆరోపించారు. పదే పదే వాయిదాలతో విచారణకు రాకుండా ఉంటున్నారని పేర్కొన్నారు. విజయసాయి తన బినామీలతో రాష్ట్రంలో కొన్ని డిస్టిలరీలను నిర్వహిస్తున్నట్లు తమ విచారణలో బయటపడిందని, ఈ అంశం వెలుగులోకి రాగానే మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేయాలని కేంద్ర హోంమంత్రికి లేఖలు రాసినట్లు తెలిపారు.

**నాపై బెదిరింపులు**

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 2 ఏళ్లలో చాలా మందిని విజయసాయి బెదిరించి వారి ఆస్తులను కబ్జా చేయించారని ఆరోపించారు. కుటుంబసభ్యుల కంపెనీల కోసం బెదిరించి భూములు కొన్నారన్నారు. వాస్తవానికి విశాఖ దసపల్లా భూముల విషయంలో బెదిరించి, అభివృద్ధి ప్రాతిపదికన భూ యజమానులకు నామమాత్రపు వాటాతో స్వాధీనం చేసుకోవడంలో కూడా ఆయన సూత్రధారిగా ఉన్నట్లు తెలిపారు. వీటిలో కొన్నింటిని తాను ప్రస్తావించినప్పుడు ఎంపీ విజయసాయి బహిరంగంగా విలేఖరుల సమావేశంలో తనను బెదిరించారని పురందేశ్వరి ఆరోపించారు. ఇలాంటి అంశాలపై భవిష్యత్తులో మాట్లాడితే, ప్రజల మధ్య బయట తిరగకుండా చేస్తానని వ్యక్తిగత దూషణలు చేశారన్నారు.

**బెయిల్ రద్దు చేయాలి**

మాజీ మంత్రి వివేకాను గొడ్డలితో నరికి హత్య చేసినవేళ.. ప్రెస్‌మీట్ పెట్టి అది కేవలం గుండెపోటు, సహజ మరణమని చెప్పిన మొదటి వ్యక్తి విజయసాయి అనే అంశం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇలాంటి వారి వల్ల మన వ్యవస్థలపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. తన లేఖను పరిశీలించి ప్రస్తావించిన అంశాల్లో జోక్యం చేసుకొని విజయసాయి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. వచ్చే 6 నెలల్లో ఈ కేసులన్నింటినీ ఒక కొలిక్కి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సీజేఐకి పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో ఘనంగా గాయత్రీ హోమం





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోకకళ్యాణమే సంకల్పంగా కల్వకొలను చిత్తరంజన్ దాస్ స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం అంబికాబాగ్ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో దైవ శక్తుల ప్రేరణ ద్వారా సమస్త మానవాళికి శుభం కలగాలని సంస్థ సంకల్పించిన శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞంలో భాగంగా సామూహిక గాయత్రీ మంత్ర హవనం నిర్వహిస్తున్నట్లు సంస్థ గురుదేవులు బ్రహ్మశ్రీ కల్వకొలను శ్రీరామ చంద్ర మూర్తి తెలిపారు.

శనివారం యజ్ఞా స్థలంలో మీడియాతో అయన మాట్లాడుతూ కేవలం లోకకళ్యాణమే సంకల్పంగా సంకల్పించిన శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞంలో సుమారు 3000 మంది నిత్య సంధ్యోపాసకులు నిత్యం జపం చేస్తున్నారని, దేవీ భాగవత అనుసారంగా నిర్వహిస్తున్న శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞానికి పంచాహ్నిక దీక్షతొ, సహస్రాధిక రుత్విక్కులు చతుర్వింశాత్మక కుండ హవనము,మండపారాధనలు, దీక్షా ధారణలు, సీతారామ కళ్యాణ మహొత్సవం, శ్రీ రామ పట్టాభిషెక మహొత్సవం, సాధు సమ్మెళనం , మహాపూర్ణాహుతి ఇత్యాది కార్యక్రమాలు అత్యంత వైభవంగా 2024 జూలై 27 నుంచి 31 వరకు ఐదు రోజుల కార్యక్రమంగా శ్రీ రామచంద్రుని జన్మ భూమి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య లొ నిర్వహించనున్నట్లు తెలిపారు.అయోధ్యలో నిర్వహించే కార్యక్రమాలకు హిందువులందరూ ఆహ్వానితులేనని తెలిపారు.అత్యంత భక్తి శ్రద్దలతో సంధ్యోపాసకులు శతకోటి గాయత్రీ మంత్ర జప యజ్ఞంలో పాల్గొన్నారని,ఇదే ప్రాంగణంలో మహిళలతో లలితా సహస్రనామ పారాయణం,అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సనాతన ధర్మవ్యాప్తికి విశెష కృషి చేస్తూ అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జగన్మాత ఆశీస్సులతో సకల మానవాళికి శుభం జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సోమరాజు రఘునాథ్,ప్రిన్సిపల్ కో ఆర్డినేటర్లు మిర్తి పాటి వెంకటరామయ్య, ఖండవల్లి సీతారాం, కేసీడిటి సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయ కళాశాలకు ఏ.సి బహూకరించిన విద్యార్థి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాలకు ఎల్ఎల్‌బి చివరి సంవత్సరం విద్యార్థి దాసరి ఫృధ్వి రెడ్డి నూతన ఏ.సి బహూకరించారు. తాను చదువుకుంటున్న కళాశాలకు తనవంతు సాయంగా దీనిని అందజేశారు. శనివారం ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మిని కార్యాలయంలో కలసి నూతన ఏ.సిని అందజేశారు. భవిష్యత్తులో సైతం ఇదేవిధమైన సహాయాన్ని అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఏయూ న్యాయ కళాశల ఎందరో న్యాయ కోవిదులను, రాజకీయ నాయకులను దేశానికి అందించిందన్నారు. ఇక్కడ ఉన్నత విద్యను అభ్యశించిన విద్యార్థులు ఉన్నతంగా రాణించడం వర్సిటీకి గర్వకారణమన్నారు. విద్యార్థులు, పూర్వవిద్యార్థులు కళాశాల అభివృద్దిని కాంక్షిస్తూ పనిచేయడం సంతోషదాయకమన్నారు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633,
7981904385




# జగనన్న పాలనలో మహిళలే మహరాణులు అంటున్న అవంతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న వైయస్సార్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంకి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర గారు ముఖ్య అతిథులు గా పాల్గోవడం జరిగింది.

కార్యక్రమంలో భాగంగా యంయల్ఏ అవంతి - కలెక్టర్ మల్లిఖార్జున రావు - జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర వైయస్సార్ చేయూత మహిళామార్ట్ ను ప్రారంభోత్స వం చేయడం జరిగింది.

అనంతరం మొత్తం శెట్టి శ్రీనివాసరావు అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మార్ట్ ను సందర్శించి మార్ట్ లో ఉత్పత్తులు కోసం అడిగి తెలుసుకోవడం జరిగింది.

అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళా సాధికారత లో బాగంగా వైయస్సార్ చేయూత మహిళా మార్ట్ ఉపాధి ఒకటని, ఈ మహిళా మార్ట్ ద్వారా మండలం లో ఉన్న ప్రజలు అందరికి నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించడం జరుగుతుందని,నాణ్యమైన సరుకులు అందించడం వలన ప్రజలకు నాసిరకం సరుకులు,కల్తీ సరుకులు నుంచి విముక్తి కలుగుతుంది అని దీని వలన ఆరోగ్యంగా జీవిస్తారు కనుక ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


అనంతరం అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న పాలనలో మహిళలే మహరాణులు అని,మహిళా సమైఖ్యల ద్వారా జీవనోపాధులు ఏర్పాటు చేసి వివిధ ఆదాయ అభివృద్ధి కలాపాలు చేపట్టి ప్రతీ ఒక్క సభ్యురాలిని మహిళా పారిశ్రామిక వేత్తలు గా తీర్చి దిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతీ వేదికలో చెప్పిన రీతికి అనుగుణంగా మహిళలకు వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా,సున్నా వడ్డీ ఇలా పలు పథకాలు ఇవ్వడం తో పాటు దానికి బ్యాంక్ లను అనుసందానం చేస్తూ స్త్రీనిధి,ఉన్నతి మరియు జగనన్న తోడు రుణాలు ద్వారా ఆర్థికత చేకుర్చు చేస్తూ,మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులను అంతర్జాతీయ మార్కెట్ లో అమ్ముకునే విధంగా ప్రభుత్వం వివిధ సంస్థలు ద్వారా ప్రోత్సాహం అందిస్తుంది అని, విశాఖ జిల్లా లోనే మొట్ట మొదటి మహిళా మార్ట్ ను ఆనందపురం లో ప్రారంభించడం చాలా సంతోషం గా ఉందని,ఆనందపురం మండలం లో ఉన్న 1522 సంఘాల్లో ఉన్నటువంటి 15659 మంది మహిళలు అందరి ఇది ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.మహిళలను ఆర్థికంగా కాకుండా రాజకీయాలు లో కూడా పదవులు అదరోహించేలా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన మహిళా రిజర్వేషన్ లను ఆంధ్ర ప్రదేశ్ లోనే దేశంలో అధిక శాతంలో ప్రవేశ పెట్టి పదవుల్లో మహిళలకు పెద్దపీట వేసిన గొప్ప నాయకుడు జగనన్న అని,మహిళలు మీరంతా బాగుండాలంటే మళ్ళీ జగనన్న నే ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శుభద్ర మాట్లాడుతూ దేశంలో మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం జగనన్నే అని,నాటి నుండి నేటి వరకు సమాజంలో మహిళలను వంటింటికి మాత్రమే పరిమితం చేస్తే జగనన్న మాత్రం మహిళలే ప్రగతికి పునాదులు అంటూ అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి ఎదగేలా చేసారని ఈరోజు మాకంటూ ప్రత్యేక గుర్తింపు గౌరవం లభిస్తుంది అంటే అది వైసిపి ప్రభుత్వం లో జగనన్న పాలనలోనే అని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా మల్లిఖార్జున రావు విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ శుభద్ర - జిల్లా అధికారులు - ప్రాజెక్ట అధికారి - సెర్ప్ అధికారులు - మండలం వైసిపి పార్టీ శ్రేణులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సంతాన సాఫల్యతకు
ఆయుర్వేద మందులతో చికిత్స
కృత్రిమ పద్ధతులు కాకుండా ఎటువంటి ఆపరేషన్స్ లేకుండా మీరే మీ పిల్లలుగా పుట్టాలి అనుకునే వారు సంప్రదించండి.
Dr.R. Sivaji Ph.D., INFERTILITY SPECIALIST
ట్రైఫోర్స్: మీ వ్యాదులకు మీరు వాడే మందులతో పాటు వాడిన ఆయా వ్యాదులు తొందరగా శాశ్వతంగా తగ్గుతాయి ట్రైఫోర్స్ పోర్ట్: వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తకు వాడే మందు. ఇది నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవించేలా చేస్తుంది.
Online & offline Cell: 94401 04422

# 9 నుండి 100 దేశాలలో శాంతి సద్భావనా యాత్ర



విజయనగరం, (విశాఖ సమాచారమ్): తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన వందే విశ్వమాతరం పేరుతో ప్రారంభం కానున్న 100 దేశాల సద్భావనా యాత్రకు సంబంధించిన గోడప్రతులను విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి శనివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవాపురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ తెలుగులు వెలుగులు విరజిమ్ముతూ, తెలుగు సాహితీ సౌరభం గుబాళింపచేస్తూ, విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి రక్షణ, మానవీయ విలువల వంటి బృహత్ లక్ష్యాలతో ప్రారంభమైన యాత్ర విజయవంతంగావాలని, తానా ఖ్యాతి మరింత పెరగాలని అభిలషించారు. శత శతకకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ వందేవిశ్వమాతరమ్ పేరుతో వందకు పైగా దేశాలలో శాంతిసద్భావనా యాత్రకు శ్రీకారం చుట్టడం చాలా గొప్పవిషయమని అన్నారు. తానా మరో బృహత్కార్యానికి శ్రీకారం చుట్టిందని, సాహిత్య సాంస్కృతిక, సామాజిక, చైతన్య ప్రపంచ యాత్ర రెండేళ్లపాటు జరుగుతుం దని, 9వ తేదీన ఆఫ్రికా ఖండంలో బోట్స్‌వానా దేశంలో తెలుగు సంఘం అధ్యక్షులు తోటకూర వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలోప్రారంభమౌ తుందని అన్నారు. ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్, తానా పూర్వ అధ్యక్షులు వందే విశ్వమాతరమ్ ఛైర్మన్ జయశేఖర్ తాళ్లూరి ఆధ్వర్యంలో జరగడం అభినందనీయమని అన్నారు. తానా ప్రతినిధుల కోరిక మేరకు గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ పాల్గొన్నారు.

జై బ్రాహ్మణ! జై పురోహిత !!
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య
రిజిష్టర్ నెంబర్ : 53/2020
డోర్ నెం. 12-08-09/ఎ, సోమగుండం ఉత్తరం వీధి,
గునుపూడి, భీమవరం-534 201, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్
★ పౌరోహిత్యం బ్రాహ్మణ కుల వృత్తిగా ప్రభుత్వం గుర్తించాలి ★



ఆహ్వానము
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సభ్యులకు, యావన్మంది బ్రాహ్మణులకు బంధుమిత్రులకు...
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య వారు నమస్కరిస్తూ హృదయపూర్వక ఆహ్వానము
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా బ్రహ్మశ్రీ వేదమూర్తులైన పేరి కామేశ్వరరావు ది. 10-11-2023 శుక్రవారం ఉదయం గం. 10-08 ని॥లకు విజయవాడ, గొల్లపూడిలో గల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ భవన ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయుచున్నారు.
ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య హక్కులు సాధించుకోవడానికి, లక్ష్య సాధనకు శ్రీ పేరి కామేశ్వరరావు గారు చేదోడు వాదోడుగా ఉంటూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చిన విషయం మీకందరికి తెలిసినదే.
కావున తామెల్లరూ ఈ సమాచారం మన తోటి బ్రాహ్మణులు అందరికి తెలియచేసి, తామందరు బంధుమిత్ర సపరివారంగా విచ్చేసి ప్రమాణస్వీకారోత్సవ మహాసభ ను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.
విందు : ఉదయం 11-30 నుండి సభా ప్రాంగణం వద్ద
విన్నపము : సమయాభావం వలన ప్రత్యక్షంగా ఆహ్వానించలేకపోతున్నందుకు మన్నించి ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలి. కార్యక్రమానికి వచ్చేవారు దయచేసి ముందుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగారికి తెలియచేస్తే మీకు తగిన ఏర్పాట్లు చేయగలరు.
పొదిల నారాయణమూర్తి, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, సెల్ : 94404 57161
టి.వి.విద్యాధర శాస్త్రి, రాష్ట్ర అధ్యక్షులు, సెల్ : 96183 90488
మేడవరపు లక్ష్మణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెల్ : 99480 58704
దీక్షితుల రామకృష్ణ, రాష్ట్ర కోశాధికారి, సెల్ : 99632 14189
నాగభట్ల రవిప్రసాద్ శర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి, సెల్ : 98496 44369
బంకుపల్లి అంజనీకుమార్‌శర్మ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, సెల్ : 89775 85886
బళ్ళమూడి దివాకర్‌శాస్త్రి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సెల్ : 94402 21591
పురాణం శేషు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సెల్ : 77804 05770
పాణ్యం శ్రీనివాస శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సెల్ : 94403 93036
అభినందనలతో : యామిజాల నరసింహమూర్తి, మాజీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, సెల్ : 99126 26900

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676